సాక్షి 24|7

గుంటూరు

బుధవారం 30-8-2017



మా నాన్న, తాత చెడుగుడు బాగా ఆడేవారు. అయితే, వారు అంతర్జాతీయ స్థాయికి చేరలేకపోయారు. అందువల్ల నన్ను అంతర్జాతీయ స్థాయి పోటీలకు తీసుకువెళ్లాలని నాన్న చాలా కష్టపడ్డారు. ఆర్చరీపై ప్రేమ పెంచుకునేలా చేశారు.

– వెన్నం జ్యోతిసురేఖ
అర్జున అవార్డు గ్రహీత

10&11లో

నవరత్నాలు... ప్రతి ఇంటికి వరం



సభలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత శ్రీకృష్ణదేవరాయలు, వేదికపై నేతలు అన్నాబత్తుని, కత్తెర సురేష్‌కుమార్ తదితరులు

3లో

రైతన్న కన్నెర్ర



నిడమర్రు గ్రామసభను బహిష్కరించి వెళ్లిపోతున్న రైతులు

18లో

డేంజర్ జర్నీ

- అధ్వానంగా సీఎన్‌జీ బస్సుల నిర్వహణ
- విజయవాడలో గ్యాస్ లీకై సిటీ బస్సు దగ్ధం
- కానరాని భద్రత ప్రమాణాలు
- ఆందోళనలో ప్రయాణికులు



‘ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం.. సుఖవంతం’ అని ప్రచారం చేస్తున్న యాజమాన్యం.. ఆ మేరకు భద్రత ప్రమాణాలు పాటించడం లేదు. ముఖ్యంగా సీఎన్‌జీ బస్సుల నిర్వహణను గాలికొదిలేసింది. విజయవాడలో మంగళవారం సీఎన్‌జీ బస్సు అగ్నికి ఆహుతి అవడమే ఇందుకు నిదర్శనం. డ్రైవర్ అప్రమత్తతతో పెను ముప్పు తప్పినా సీఎన్‌జీ బస్సుల భద్రతలో ఆర్టీసీ వైఫల్యాలను మాత్రం వెలుగులోకి తెచ్చింది.

2లో

డేంజర్ జర్నీ

- సీఎన్‌జీ బస్సు కాలిపోవడంతో ప్రయాణికుల్లో ఆందోళన
- భద్రత ప్రమాణాలపై పలు అనుమానాలు

సాక్షి, అమరావతిబ్యూరో : ఆర్టీసీ సీఎన్‌జీ బస్సుల్లో ప్రయాణం... ప్రాణసంకటంగా మారింది. నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా పలుమార్లు రోడ్డు మధ్యల్లో బస్సులు నిలిచిపోయాయి. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేశాయి. అయితే, గ్యాస్ లీకేజీ కారణంగా విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రి ఎదుట మంగళవారం ఆర్టీసీ సిటీ సర్వీస్ నంబరు-54(ఏపీ11జెడ్6409) పూర్తిగా కాలిపోవడం సంచలనం సృష్టించింది. బస్సు డ్రైవర్ ఆకుల వెంకటేశ్వరరావు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది. అయినా ఈ ఘటన భద్రత లోపాలను మాత్రం వెలుగులోకి తీసుకొచ్చింది. మరోవైపు సీఎన్‌జీ బస్సులో గ్యాస్ లీకేజీ, అగ్నిప్రమాదంపై ఆర్టీసీ అధికారులు ఇంతవరకు ప్రాథమిక అంచనాకు రాలేకపోయారు. సీఎన్‌జీ బస్సులో గ్యాస్ లీకు అయిన కొద్దిసేపటికే అగ్నిప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణం ఏమిటన్నది ప్రాథమికంగా అంచనాకు రాలేకపోయారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయి అని చెబుతున్నారు. షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగి ఉంటుందనే విషయాన్ని మాత్రం చెప్పలేకపోవడం గమనార్హం. తమ పొరపాటును కప్పిపుచ్చి, ప్రమాదాన్ని చిన్నది చేసి చూపించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

300 బస్సులు.. 2వేల సర్వీసులు..

విజయవాడ నగరంలో ఎస్ఎన్‌జీ బస్సులు 300 ఉన్నాయి. ఇవన్నీ సిటీ సర్వీసులుగా నగరంలోని అన్ని ప్రాంతాలతోపాటు మంగళగిరి, అమరావతి, సచివాలయం, గుంటూరు, ఎయిర్ పోర్టు, గన్నవరం, నూజివీడు, హనుమాన్‌జంక్షన్, పామర్రు తదితర మార్గాల్లో నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. రోజూ సీఎన్‌జీ బస్సులు 2వేల సర్వీసులు తిరుగుతుంటాయి. ఒక్కో సర్వీసుకు సగటున 30మంది చొప్పున రోజుకు 60వేల మంది వరకు ప్రయాణిస్తుంటారు.



పూర్తిగా కాలిపోయిన ఆర్టీసీ సీఎన్‌జీ బస్సు... ఇన్‌సెట్.. డ్రైవర్ ఆకుల వెంకటేశ్వరరావు

నేడు నిపుణుల బృందం తనిఖీ

ప్రమాదానికి గురైన సీఎన్‌జీ బస్సును అశోక్ లేల్యాండ్ కంపెనీ నుంచి కొనుగోలు చేశారు. ఆ సంస్థ ప్రతినిధులకు ప్రమాద విషయాన్ని తెలిపారు. చెన్నై నుంచి ఆ సంస్థ నిపుణులు బుధవారం రానున్నారు.

నిర్వహణ లోపమే శాపం

- భద్రతా ప్రమాణాల విషయంలో ఆర్టీసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ఆందోళనకరంగా మారింది. సీఎన్‌జీ బస్సులకు సంబంధించి అంతర్జాతీయంగా 'యూఎన్ ఈసీఈ ఆర్110' పేరిట భద్రతా ప్రమాణాలను నిర్దేశించారు. వాటిని ఆర్టీసీ గాలికి వదిలేసింది.
- సీఎన్‌జీ బస్సులో ప్రెజర్ రిలీఫ్ వాల్వ్ ఉంటుంది. ట్యాంకులో ఒత్తిడి పెరిగితే దాని నుంచి గ్యాస్ లీక్ అయి వెంటనే పైకి వెళ్లి గాలిలో కలిసిపోవాలి. ఎందుకంటే సాధారణ గాలి కంటే ఆ గ్యాస్ తేలికగా ఉంటుంది. కానీ, మంగళవారం ఆర్టీసీ బస్సు ప్రమాదంలో అలా గ్యాస్ పైకి వెళ్లలేదు. గ్యాస్ లీక్ అయిన కొద్దిసేపటికే బస్సులో మంటలు చెలరేగాయి. ఏదో స్పార్క్ వచ్చిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఆ స్పార్క్ ఎలా వచ్చిందన్నది మాత్రం చెప్పలేకపోతున్నారు. వాస్తవానికి ప్రెజర్ రిలీఫ్ వాల్వ్‌లు సక్రమంగా ఉన్నాయా.. లేదా... అని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలి. ఆ విషయంలో ఆర్టీసీ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు నిపుణులు భావిస్తున్నారు.
- సీఎన్‌జీ బస్సులో ట్యాంకు సామర్థ్యం కీలకమైనది. ఎలాంటి లీకులకు ఆస్కారం లేకుండా తరచూ బోనఫైడ్ టెస్టింగ్ నిర్వహించాలి. ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును నిర్దేశిత కాలంలో బోనఫైడ్ టెస్ట్ చేశారా.. లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్ష చేసి ఉంటే లీకేజీ లోపాలను ముందే గుర్తించగలిగేవారు కదా... అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.
- నిర్వహణాలోపం వల్ల సీఎన్‌జీ ట్యాంకు సామర్థ్యం సన్నగిల్లింది. గ్యాస్ లీకేజీకి ఇదే ప్రధాన కారణమని భావిస్తున్నారు.

ఉద్యాన శాఖలో అధికారుల చేతివాటం

- డబ్బు ఇవ్వకపోతే సబ్సిడీలో కోత
- ఫోన్ రికార్డు చేసి కమిషనర్‌కు రైతుల ఫిర్యాదులు
- డీడీ సస్పెన్షన్

సాక్షి, అమరావతి బ్యూరో : ఉద్యాన శాఖలో రైతులకు సబ్సిడీ మంజూరులో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. చేయి తడిపితేనే సబ్సిడీలు మంజూరు చేస్తున్నారు. దీనిపై రైతుల ఫిర్యాదు మేరకు కమిషనర్ చిరంజీవి చౌదరి అందుకు బాధ్యుడైన ఉద్యాన శాఖ జిల్లా ఉప సంచాలకుడు (డీడీ) జయచంద్రారెడ్డిపై సస్పెన్షన్ వేటు వేశారు. వివరాలివీ...

మందపాడుకు చెందిన శివరామిరెడ్డి కూరగాయలు, పూల సాగు చేశారు. ఇందుకోసం కిందిస్థాయిలో హార్టికల్చర్ అధికారులు, ఏడీ రైతుకు రూ.1.37 లక్షల సబ్సిడీ కోసం సిఫారసు చేశారు. డీడీ జయచంద్రారెడ్డి ఈ మొత్తాన్ని రూ.90 వేలకు తగ్గించినట్లు సమాచారం. పూర్తి స్థాయిలో సబ్సిడీని మంజూరు చేయడానికి డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఆ విషయాన్ని రైతులు ఫోనులో రికార్డు చేసి, ఉద్యాన శాఖ కమిషనర్‌కు వినిపించినట్లు సమాచారం. దీంతో పాటు గోరంట్లకు చెందిన ప్రసాదరెడ్డి షేడ్ నెట్ ఏర్పాటు చేసుకుంటే, సబ్సిడీ మంజూరు చేసేందుకు డబ్బు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇలా తాడికొండ, మంగళగిరి, నారాకోడూరు, వినుకొండ ప్రాంతాలకు సంబంధించి ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తమకు అందవలసిన సబ్సిడీ మంజూరు కోసం డబ్బు డిమాండ్ చేస్తున్నట్లు పలువురు రైతులు ఉద్యాన శాఖ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.



జయచంద్రారెడ్డి, ఉద్యాన శాఖ డీడీ

దీనికితోడు ఉద్యానశాఖ అధికారులు, ఏడీలు, డీడీకి సమన్వయం లోపించినట్లు ఆ శాఖ అధికారుల్లో చర్చ సాగుతోంది. రైతులు చేసిన ఫిర్యాదుపై ఉద్యాన శాఖ కమిషనర్.. డీడీ జయచంద్రారెడ్డిని ఆరా తీయగా, ఏదో ఖర్చులున్నాయని, అందుకోసం డబ్బు డిమాండ్ చేసిన మాట వాస్తవమేనని ఒప్పుకొన్నట్లు ఆ శాఖ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన కమిషనర్ సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. గతంలోనూ జయచంద్రారెడ్డిపై కడపలో పనిచేసే సమయంలో, గుంటూరులో ఏడీగా పనిచేస్తున్న సమయంలో అవినీతి ఆరోపణలపై సస్పెన్షన్ విధించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన స్థానంలో ఏపీ ఎంఐ పీడీ పద్మావతికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలుస్తుంది.

సబ్సిడీలో కోత వేశారు

నేను టమాటా, యూరోపియన్ కుకుంబర్ 4 వేల మీటర్లలో సాగుచేశాను. నాకు 2.80 లక్షల సబ్సిడీ రావాల్సి ఉంది. అయితే కింది స్థాయిలో హార్టికల్చర్ అధికారులపై డీడీ ఒత్తిడి తేవడంతో వారు కేవలం రూ.1.37 లక్షల సబ్సిడీకి సిఫారసు చేశారు. దీనిని మంజూరు చేసేందుకు డీడీ రూ.30 వేలు డిమాండ్ చేశారు. డబ్బు ఇవ్వకపోవటంతో రూ.90 వేలు సబ్సిడీ మాత్రమే మంజూరు చేశారు. ఆధారాలతో జరిగిన విషయాన్ని ఆగస్టు 10న ఉద్యానశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాను. ఆగస్టు 23న కమిషనర్‌ను కలిసి వివరించాను. అదేరోజు సాయంత్రం ఫిర్యాదు చేసిన మరో రైతు ప్రసాదరెడ్డిని పిలిపించారు. అప్పటికే డీడీ జయచంద్రారెడ్డిని పిలిపించారు. ఇరువురి సమక్షంలో వారి మధ్య సంభాషణను విన్నారు. రూ.30 వేలు లంచం డిమాండ్ చేసిన విషయం డీడీ అంగీకరించారు.

– శివరామిరెడ్డి, రైతు, మందపాడు

ఆరోపణలపై విచారణాధికారిని నియమిస్తున్నాం

గుంటూరు డీడీ జయచంద్రారెడ్డిపై రైతుల నుంచి ఫిర్యాదులు రావటంతో అతన్ని సస్పెండ్ చేశాం. విచారణ జరిగి నివేదిక వచ్చాక పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాం.

– చిరంజీవి చౌదరి, ఉద్యాన శాఖ కమిషనర్

కాల్వలో దూకి గర్భిణి గల్లంతు

- తండ్రి వెంట నడుస్తూనే అకస్మాత్తుగా దూకేసిన వైనం
- జాడ కోసం పోలీసుల గాలింపు
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

రేవేంద్రపాడు (దుగ్గిరాల) : కాలువలో దూకి గర్భిణి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మండలంలోని రేవేంద్రపాడులో మంగళవారం జరిగింది. తండ్రి వెనక నడుస్తూనే ఒక్కసారిగా కాలువలోకి దూకేయడంతో అతను నిశ్చేష్టుడయ్యాడు. నిస్సహాయ స్థితిలో దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్న తండ్రిని చూసి స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామానికి చెందిన కిలారు శివలాల్‌కు కుమారుడు, కుమార్తె ఇద్దరు సంతానం. కుమార్తె చావలి భువనేశ్వరికి ఏడాదిన్నర క్రితం వట్టిచెరుకూరు మండలం చొప్పాడు గ్రామానికి చెందిన వీరనారాయణతో వివాహం జరిగింది. కొద్ది నెలల క్రితం గర్భం దాల్చిన భువనేశ్వరికి జూన్ 19న మెట్టినింట సీమంతం అనంతరం తండ్రి రేవేంద్రపాడుకు తీసుకువచ్చాడు. మంగళవారం వైద్యపరీక్షల నిమిత్తం కూతురిని వెంటబెట్టుకొని గుంటూరుకు బయలుదేరాడు. కాలిబాట వంతెనపై నడుస్తుండగా భువనేశ్వరి ఒక్కసారిగా కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వలోకి దూకేసింది. పెద్దగా శబ్దం రావటంతో వెనక్కితిరిగి చూసిన తండ్రి ఈ ఘటనతో నిర్ఘాంతపోయాడు. కళ్లముందే నీటిప్రవాహంలో కొట్టుకుపోతున్న కూతురిని చూసిన తండ్రి గుండెలవిసేలా రోదించాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మన్నెం మురళి ప్రమాదస్థలికి చేరుకుని తండ్రి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టినా భువనేశ్వరి జాడ తెలియలేదు. భువనేశ్వరికి మొదట గర్భందాల్చిన తరువాత కొద్ది నెలలకు అబార్షన్ జరిగిందని, ఆ సమయంలో ఆమె మానసికస్థితిలో మార్పులు చోటుచేసుకున్నాయని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. తండ్రి శివలాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



భువనేశ్వరి (ఫైల్)



తండ్రి శివలాల్ నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ఐ మురళి



నవరత్నాలు ప్రతి ఇంటికి వరం



హాజరైన పార్టీ కార్యకర్తలు, అభిమానులు



మాట్లాడుతున్న అన్నాబత్తుని శివకుమార్, వేదికపై సురేష్‌కుమార్, నాయకులు

- వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త లావు శ్రీకృష్ణదేవరాయలు
- అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపు

తెనాలి: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలు ప్రతి ఇంటికి వరాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే వాటి అమలుకు కట్టుబడి ఉందన్నారు. పట్టణంలోని రామవుకోటేశ్వరరావు కల్యాణ మండపంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన వైఎస్సార్ సీపీ నవరత్నాలపై తెనాలి నియోజకవర్గ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నవరత్నాల ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే అభివృద్ధికి అడ్డుపడుతోందని టీడీపీ ఎదురుదాడి చేస్తోందని, సీఎం వైఫల్యాలను ప్రజలకు చెబుతూ దాడిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

2019లో గెలుపే లక్ష్యం...

తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ 2019లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేద్దామన్నారు. ఎన్టీఆర్ తర్వాత దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేత జగన్‌మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆయనపై భరోసాతో ముందుకు వెళ్లడమే కార్యకర్తల లక్ష్యం కావాలన్నారు. పార్టీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం ఊసేలేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి, కొల్లిపర ఎంపీపీ తోడేటి చంటి, జెడ్పీటీసీ సభ్యుడు భట్టిప్రోలు వెంకటలక్ష్మి, నాయకులు నాగుమోతు శివనాగేశ్వరరావు, ఆరిగ చంద్రారెడ్డి, తాడిబోయిన రమేష్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

బోరుబావిలో బాలుడిని కాపాడిన జేసీబీ డ్రైవర్లకు సత్కారం



డ్రైవర్ ఎర్రగోళ్ల వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న ఎస్పీ

గుంటూరు ఈస్ట్: నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఉమేష్ చంద్ర హాలులో మంగళవారం వినుకొండ బోరుబావి ఘటనలో బాలుడిని రక్షించిన ముగ్గురు జేసీబీ డ్రైవర్లను రూరల్ ఎస్పీ సి.హెచ్.వెంకట అప్పలనాయుడు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీబీ డ్రైవర్లు ఎర్రగోళ్ల వెంకటేశ్వర్లు, కొజ్జు అప్పన్న, బొలిమెర జానులు సమయస్ఫూర్తితో బోరుబావికి సమాంతరంగా తవ్వి బాలుడిని రక్షించారన్నారు. అనంతరం వారికి అభినందనలు తెలిపారు.

గోవుల అక్రమ రవాణాను ఉపేక్షించం



విద్యాసంస్థల బస్సు రికార్డులు తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

నగరంపాలెం(గుంటూరు): గోవుల అక్రమ రవాణా పాల్పడితే సహించమని, వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఉప రవాణా కమిషనర్ జీసీ రాజరత్నం తెలిపారు. మంగళవారం స్వర్ణభారతినగర్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో లారీ అసోసియేషన్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2వ తేదీన బక్రీద్ సందర్భంగా పాలిచ్చే పశువులు, నిషిద్ధ జంతువులను వాహనాల్లో తరలించడం నేరమన్నారు. ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపడుతున్నాయని, దొరికితే కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. జిల్లాలోని క్రోసూరు, చిలకలూరిపేట, వినుకొండ తదితర ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

స్కూల్ బస్సులపై 10 కేసులు నమోదు

నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 10 స్కూల్ బస్సులపై మంగళవారం రవాణాశాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. జిల్లాలో పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. స్కూల్ బస్సులను పెళ్లిళ్లకు, శుభాకార్యాలయాలకు వినియోగించరాదన్నారు. అలా చేస్తే బస్సులను సీజ్ చేస్తామన్నారు.

రైతు ఆత్మహత్యపై కేసు

మృతుడి భార్య ఫిర్యాదు

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం కందుల వారిపాలెం గ్రామానికి చెందిన రైతు బూతుకూరి నాగిరెడ్డి ఆత్మహత్య వేధింపుల వల్లే జరిగిందని మృతుడి భార్య జయమ్మ మంగళవారం సత్తెనపల్లి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామంలో స్థలం విషయంలో మేనల్లుడు శ్రీనివాసరెడ్డితో పాటు మరికొందరి వేధింపులతోనే తన భర్త ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ మీర్జా నజీర్‌బేగ్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

లేఖ విషయం తెలితేనే..

మృతుడి జేబులో దొరికిన లేఖలో ఉన్నదేమిటి? దానిలో ఉన్న పేర్లను పోలీసులు బయట పెట్టలేదన్న విషయాలు ప్రశ్నార్థకంగా మారాయి. టీడీపీకి చెందిన నేతల పేర్లను దానిలో తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. ఎంత మందిపై కేసు నమోదు చేస్తారనేది ఇప్పుడే తేల్చలేమని పోలీసులు చెబుతున్నారు. కేవలం సంతకం మాత్రమే పెట్టగలిగే నాగిరెడ్డి జేబులో లేఖ రాసి ఎందుకు ఉందనే విషయం తేలాల్సి ఉంది.

కొనసాగిన కౌన్సెలింగ్

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం లాంఫాం వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో వ్యవసాయ డిపొమో కోర్సులో రెండో విడత కౌన్సెలింగ్ మంగళవారం కొనసాగింది. సోమవారం జరిగిన కౌన్సెలింగ్‌లో ముఖ్యఅతిథిగా వీసీ డాక్టర్ వి.దామోదర్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. విద్యార్థులకు 500 సీట్లు కేటాయించామన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.వి.సత్యనారాయణ, అగ్రికల్చర్ డీన్ డాక్టర్ పి.రమేష్‌బాబు, పాలిటెక్నిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ వి.సునీల్‌కుమార్‌బాబు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అవార్డులు

- పోలీస్ అధికారులకు శోభిత, శోధన, స్పందన పురస్కారాలు



రూరల్ ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఓఎస్డీ సుధాకర్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ , చిలుకలూరిపేట సీఐ సురేష్‌బాబు

గుంటూరు ఈస్ట్: నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం ఉమేష్ చంద్ర హాలులో మంగళవారం రూరల్ ఎస్పీ సి.హెచ్.వెంకట అప్పలనాయుడు జిల్లాలో ప్రతిభ కనబరిచి కేసులను ఛేదించిన వారికి, వృత్తి బాధ్యతలను బాగా నిర్వర్తించినందుకు గాను పలువురు పోలీసు అధికారులకు శోభిత ,స్పందన, శోధన అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్పీ మాట్లాడుతూ.. కేసులు ఛేదించటంలో ప్రతిభ కనబరిచినవారికి శోధన అవార్డులు, ఇతర విభాగాల్లో బాగా పనిచేసినందుకు ఇతర అవార్డులు ఇస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మాక్ డ్రిల్ చేయించిన ఓఎస్డీ సుధాకర్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణలకు శోభిత అవార్డులు అందజేశారు. పిడుగురాళ్ల బస్టాండ్‌లో పోలీసులకు దొరికిన ఏడేళ్ల బాలుడిని మహారాష్ట్రకు చెందిన తల్లిదండ్రులకు అప్పగించినందుకు గాను పిడుగురాళ్ల సీఐ హనుమంతరావుకు స్పందన అవార్డు, దోపిడీ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తెనాలి త్రీటౌన్ సీఐ అశోక్ కుమార్‌కు, హత్య కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన చిలుకలూరిపేట సీఐశోభన్‌బాబుకు, చోరీ కేసు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన చిలుకలూరిపేట టౌన్ సీఐ సురేష్‌బాబుకు, యాక్సిడెంట్ కేసులో నిందితులను పట్టుకున్న రేపల్లె రూరల్ సీఐ పి.వి.ఆంజనేయులకు శోధన అవార్డులు అందజేశామన్నారు.

తప్పిన ప్రమాదం

- అదుపుతప్పి కాలువలో పడబోయిన శ్రీచైతన్య స్కూలు బస్సు
- గతంలోనే డ్రైవర్‌కు హెచ్చరికలు



కాలువ అంచున ఆగిన బస్సు

ఐనవోలు(తుళ్లూరు రూరల్): స్కూల్ బస్సు అదుపుతప్పి పంట కాలువలోకి వెలబోయిన ఘటన మంగళవారం ఉదయం తుళ్లూరు మండలం ఐనవోలు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళగిరి పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ బస్సు రోజు లాగానే మంగళవారం ఐనవోలులో 40 విద్యార్థులను ఎక్కించుకుని బయల్దేరిన కొద్దిసేపటికే అదుపు తప్పి రోడ్డుపక్కన కాలువలో పడబోతూ అదృష్టవశాత్తూ ఆగింది. దీంతో విద్యార్థులంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు అక్కడికి వచ్చి చిన్నారులను బస్సు నుంచి దించారు. డ్రైవర్ పరారు కాగా గ్రామస్తులు విద్యాసంస్థ యాజమాన్యానికి సమాచారం అందించారు. ఘటన జరిగిన మూడు గంటల దాకా ఎవరూ రాకపోవడంతో ఆగ్రహించిన చిన్నారుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా డ్రైవర్‌ను మూడు సార్లు హెచ్చరించామని, అయినా నిర్లక్ష్యంగానే బస్సు నడుపుతున్నాడని తల్లిదండ్రులు వాపోయారు. స్వల్పంగా బస్సును ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు ఘటన స్థలానికి వచ్చారు.

నిర్వాసితుల గ్రామం సందర్శన

సాక్షి ఎఫెక్ట్..

గోవిందాపురం (మాచవరం): మండలంలోని గోవిందాపురం ప్రజలకు ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యాన్ని తొలగించడంపై 'పేదలపై ప్రతాపమా..!' అంటూ 'సాక్షి'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. అలాగే వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి సోమవారం కలెక్టర్ కోన శశిధర్‌ను కలిసి గ్రామ సమస్యలను వివరించారు. ఈమేరకు మంగళవారం పులిచింతల ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ ఎల్.విజయ్‌చందర్ గ్రామానికి విచ్చేశారు. గ్రామస్తుల సమస్యల గురించి విచారించారు. వన్ టైం సెటిల్‌మెంట్ ద్వారా నష్ట పరిహారం అందించామని, గ్రామాన్ని ఖాళీ చేయాలని గ్రామస్తుల్ని కోరారు. మోర్జంపాడులో ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే ఖాళీ చేస్తామని గ్రామస్తులు తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ ధనుంజయ్, సర్వే ఇన్‌స్పెక్టర్ జయరాజ్ , డిప్యూటీ తహసీల్దార్లు, సర్పంచ్ మూలగుండ్ల రామనర్సమ్మ పాల్గొన్నారు.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 : బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 : పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



ఈరోజు

నేడు డయల్ యువర్ డీఎం

బాపట్ల : ఆర్టీసీలో ఏమైన సమస్యలు ఉంటే బుధవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు జరిగే డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని డీఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఫోన్: 08643-220074 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.

సంత :

పిట్టలవానిపాలెం : మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూరగాయల సంత జరుగుతుంది. సంతలో అన్ని రకాల తాజా కూరగాయలు లభిస్తాయి.

కరెంటు బిల్లులు

మండలంలోని చందోలు, కొత్తపాలెం గ్రామాల్లో బుధవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చందోలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తపాలెం గ్రామాలలో కరెంటు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

కర్లపాలెం : కర్లపాలెం సెంటర్‌లోని గ్రామ చావిడి వద్ద బుధవారం విద్యుత్ సిబ్బంది కరెంటు బిల్లులు కట్టించుకుంటారని విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చెల్లించవచ్చని తెలిపారు.

తెలుగు తల్లి సుపుత్రుడు 'గిడుగు'

- వాడవాడలా తెలుగుభాషా దినోత్సవం
- గిడుగు రామమూర్తి సేవలను కొనియాడిన ప్రముఖులు
- తెలుగుభాషా ప్రాముఖ్యాన్ని పెంచాలన్న తహసీల్దార్ వల్లయ్య



తహసీల్దార్ కార్యాలయంలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న తహసీల్దార్ వల్లయ్య



గిడుగు చిత్రపటానికి పూలమాలలేస్తున్న మరుప్రోలువారిపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

బాపట్ల : తెలుగుతల్లి సుపుత్రుడు గిడుగు రామ్మూర్తి అని తహసీల్దార్ టి.వల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం గిడుగురామ్మూర్తి 154వ జయంతిను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి తహసీల్దార్ కార్యాలయం వద్ద పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి.వల్లయ్య మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి గిడుగు చేసిన సేవలు ఎనలేనివన్నారు. భాషోద్యమ పిడుగు గా గిడుగు రామ్మూర్తి చరిత్రలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. సామాన్య ప్రజానీకంలో విజ్ఞాన దీపాన్ని వెలిగించడానికి భాషా సంస్కారానికి పూనుకొన్న యోధుడు గిడుగు అన్నారు. నాడు ఆయన వెలిగించిన విద్యా దీపం ఇంకా అందరికీ వెలుగు చూపుతూనే ఉందన్నారు. డాక్టర్ పీసీ సాయిబాబు మాట్లాడుతూ వ్యవహారిక భాషా ప్రచారం కోసం తెలుగు అనే పత్రికను ప్రారంభించారన్నారు. వచనరచన ప్రాముఖ్యతను తెలియజెప్పడానికి గద్య చింతామణి అనే గ్రంథాన్ని సంకలనం చేశారన్నారు. వాడుకభాషలో జనరంజక సాహిత్యం రావడానికి ఆయనే కారణం అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ బి.ఓంకారం, సర్వేయర్ సత్యనారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మరుప్రోలువారిపాలెం పాఠశాలలో...

మండలంలోని మరుప్రోలువారిపాలెం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు వై.పోతురాజు మాట్లాడుతూ సామాన్యులు కూడా తెలుగు భాషను చక్కగా మాట్లాడేందుకు వీలుగా తెలుగుభాషను సవరించిన ఘనుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. తేనెలాంటి తెలుగు భాషను భవిష్యత్‌లో మరింత అభివృద్ధిచేయాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో వలే మన రాష్ట్రంలో కూడా కేజీ నుంచి పీజీ వరకు తెలుగు భాష సబ్జెక్ట్‌ను తప్పనిసరి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.పద్మజ, వి.జగదీష్, ఆర్.సాంబశివరావు, కె.రవీంద్రబాబు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాతృశ్రీ ఓరియంటల్ కళాశాలలో ..

బాపట్ల : మండలంలోని జిల్లెళ్ళమూడి మాతృశ్రీ ఓరియంటల్ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగు భాషా వ్యాప్తికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల రిటైర్డు రీడర్ డాక్టరు వేదాంతం సత్య శ్రీనివాసరావు అయ్యంగార్ పాల్గొన్ని తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలను కొనియాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఎల్. సుగుణ మాట్లాడుతూ తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన భాషావేత్త గిడుగును గుర్తుచేశారు. గ్రాంధిక భాషకు బదులుగా సహజసిద్ధమైన తెలుగు భాషను వాడడం మంచిదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మనీషా, శోభనా, లక్ష్మీ, నాగమణి, అఖిల్, సాయి, శివ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల	
నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
అర్జున్‌రెడ్డి	అన్నపూర్ణ
ఆనందోబ్రహ్మ	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస
ఖాజీపాలెంలో..	
నేనే రాజు నేనే మంత్రి	విజయలక్ష్మి
కర్లపాలెంలో..	
వివేకం	తిరుమల వెంకటేశ్వర
పిట్టలవానిపాలెంలో...	
జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

వరిలో సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

ఏఈవో శేషమ్మ



మాట్లాడుతున్న ఏఈవో శేషమ్మ

కర్లపాలెం : వరిలో సస్యరక్షణ పద్ధతులు పాటించాలని వ్యవసాయ విస్తరణాధికారి వెంకటశేషమ్మ తెలిపారు. మండలంలోని పాతనందాయపాలెం ఏట్రావారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. వెంకట శేసమ్మ మాట్లాడుతూ వరిలో సకాలంలో కలుపు తీసి ఎరువులు వేయాలని సూచించారు. వరిలో వచ్చే ఆకుముడత తెగులు నివారణకు మోనోక్రోటోఫాస్ మందు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అవసరం మేరకే ఎరువులు వాడాలని సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని చెప్పారు. కార్యక్రమంలో పాతనందాయపాలెం సర్పంచ్ టి.నాగమల్లేశ్వరి, వీఆర్వో అబ్రహం, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ

కర్లపాలెం : ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని ఎంఈవో టీవీ మనోరంజని తెలిపారు. కర్లపాలెం పంచాయతీ ఇందిరానగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఐఈఆర్‌టీఎస్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సహితా క్లబ్ సమావేశం జరిగింది. సమావేశంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఉపాధ్యాయులు ఇస్తున్న శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఐఈఆర్‌టీఎస్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఒకే గ్రామంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు నలుగురు ఉంటే ఆగ్రామంలోని పాఠశాలలో సహితా క్లబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మాటలు రాని చిన్నారులకు లిప్‌రీడింగ్ నేర్పిస్తామని తెలిపారు. బయట రోడ్లపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ఎలా పాటించాలో వారికి వివరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పి.రాజు,ఐఈఆర్‌టీఎస్‌లు సీహెచ్ చందన పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన



రోడ్డు ప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటరావు

కర్లపాలెం : రోడ్డు ప్రమాదాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని కర్లపాలెం ఎస్ఐ ఎస్ వెంకటరావు తెలిపారు. కర్లపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ వెంకటరావు మాట్లాడుతూ మద్యం సేవించి అతి వేగంగా వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రమాదాల్లో కొంతమంది మరణిస్తూ, మరికొంత మంది శాశ్వతంగా అంగవైకల్యంతో బాధపడుతున్నారని చెప్పారు. మైనర్లకు బైకులు ఇవ్వద్దని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. బైకులపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదని బైక నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని ఆయన ప్రయాణికులు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ఉన్నారు.

గణనాథునికి వీడ్కోలు



కర్లపాలెంలో నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు



పీవీపాలెంలో పూజలందుకుంటున్న గణనాథుడు



శృంగారపురంలో భక్తులకు అన్నసంతర్పణ చేస్తున్న కమిటీ సభ్యులు

పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెంలో విఘ్నేశ్వరుని నిమజ్జన వేడుకలు మంగళవారం కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు జరిపించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామ వీధులల్లో గ్రామోత్సవం నిర్వహించారు . జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. కనకతప్పెట్లు, బ్యాండు మేళాల నడుమ ఉత్సాహంగా చిందులు వేశారు.అనంతరం గ్రామ శివారులోని తెనాలి–నిజాంపట్నం మురుగు కాలువలో నిమజ్జనం చేశారు.



పిట్టలవానిపాలెం శివారులో పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు

ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

కర్లపాలెం : వినాయక చవితి వేడుకల్లో భాగంగా గత ఐదు రోజుల నుంచి పూజలందుకున్న గణనాథున్ని కోలాహలంగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. మండలంలోని కొత్తనందాయపాలెం, కర్లపాలెం, నల్లమోతువారిపాలెం గ్రామాల్లో వినాయక విగ్రహాలకు ఘనంగా నిమజ్జనం చేశారు.తొలుత వినాయక విగ్రహాలకు పత్ర, పూలు, పండ్లతో పూజలు చేసి అర్చనలు అభిషేకాలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లపై స్వామి విగ్రహాలను ఉంచి కనకతప్పెట్లు, డప్పువాయిద్యాలతో గణేష్ భక్తి గీతాలు ఆలపిస్తూ యువకులు గులాములు చల్లుకుంటూ ఊరేగింపుగా గణనాథుని తుంగభద్ర కాలువలో నిమజ్జనం చేశారు. కర్లపాలెం పంచాయతీ పాపిరెడ్డిపాలెంలో వినాయక మండపం వద్ద భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

భక్తులకు అన్నసంతర్పణ....

బాపట్ల : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మల వద్ద భారీ అన్నసంతర్పణ కమిటీ సభ్యులు మంగళవారం చేపట్టారు. పట్టణంలోని శృంగారపురం, దేవుడిమాన్యంలో అన్నసంతర్పణలు జరిగాయి. శృంగారపురంలోని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని కౌన్సిలర్ కొటికలపూడి రత్నకుమారి ప్రారంభించారు. అన్నసంతర్పణలో తిరుమలశెట్టి సాంబు, సురేష్, పూల నాగయ్య, కారుమూడి శ్రీనివాసరావు, చిన్న, గిరిష్ పాల్గొన్నారు. దేవుడిమాన్యంలో గణపతి నవ రాత్రులు సందర్భంగా 500 మందికి అన్నదానంచేపట్టారు. కమిటీ సభ్యులు మన్నం వెంకటస్వామి, సురేష్, సాయి, కర్రి లక్ష్మీనారాయణ, ఎం.జాలయ్య,డి.దుర్గారావు, సుబ్బారావు,మణికంఠ ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలి

సీపీఎం నాయకులు ఈమని

బాపట్ల : కేంద్రా, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడకపోతే ప్రజలే బుద్ధిచెబుతారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈమని అప్పారావు పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం కేంద్రా,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ప్రజావ్యతిరేకవిధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురవీధుల్లో నిరసన చేపట్టి పాతబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నిరసనలో ఈమని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ, బీజేపీలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెందాయని దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్యను పరిష్కారించడంలో విఫలం చెందిన ప్రభుత్వం జీఎస్టీతో లేనిపోని చిక్కులు తెచ్చిపెట్టిందన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వంలో చెలనంలేదన్నారు. మూడేళ్లలో ఆకలిరాజ్యం ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగిందని సీపీఎం తెనాలి డివిజన్ కార్యదర్శి నూతలపాటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ విధానాలను మానుకోకపోతే ప్రజలే బుద్ధిచెప్పేరోజులు దగ్గర పడ్డాయని నూతలపాటి హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కో కన్వీనర్ కె.నాగేశ్వరరావు, కె.మోహన్‌రావు, వి.శ్రీనివాసరావు, వై.భాస్కరరావు, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు జి.పూర్ణచంద్రరావు, వై.శ్రీనివాసరావు, తోటకూర సుబ్బారావు, తిరుపతిరావు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

ఎంపీడీవో ప్రశాంతి

కర్లపాలెం : గ్రామాల్లో దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జె.ప్రశాంతి తెలిపారు. కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రశాంతి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా దోమల నివారణకు ఫాంగింగ్ చేయించాలని చెప్పారు. డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ నివాస గృహాల వద్ద ఎక్కువ రోజులు నీరు నిలిచి ఉండకుండా తగిన చర్యలు తీసుకునే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని చెప్పారు. మురుగునీటి కుంటల్లో, బావులల్లో ఎబెట్ ద్రావణం చల్లాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.బాపిరాజు, సీహెచ్‌వో ఎ.ఎలీషా, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుంది

బాపట్ల : పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని బేతపూడి సర్పంచ్ కోటా ఉషారాణి తెలిపారు. మండంలోని బేతపూడి గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్యం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వార్డుల వారీగా పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకునేందుకు డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. చెత్తచెదారం ఎక్కడపడితే అక్కడ వేయరాదని సూచించారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ ఎన్.వీరభద్రరరావు, ఆరోగ్యకార్యకర్త బి.వి.రత్నకుమారి, అంగన్‌వాడీలు శోభారాణి, మల్లికా, పద్మావతి, ఆశాలు జయంతి, దీనమ్మ, శ్రావణి పాల్గొన్నారు.

పనితీరుపై క్షేత్రస్థాయి పరిశీలన

- జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై క్షేత్రస్థాయి పరిశీలన
- సూపర్‌వైజర్లతో ఒక్కొక్క ప్రాజెక్టు పూర్తిస్థాయి తనిఖీ
- రికార్డులు, ఆహార పదార్థాల పంపిణీపై నివేదిక



బేతపూడిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాడికొండ సూపర్‌వైజర్ శివకుమారి

బాపట్ల : గుంటూరుజిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ప్రభుత్వం ఆరా ప్రారంభించింది. జిల్లాలోని ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల సంఖ్య నుంచి తల్లులకు అందించే ఆహారపదార్థాల వరకు క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాజెక్టుల వారీగా రిపోర్టు తయారు చేసేందుకు ఇతర ప్రాజెక్టుల నుంచి సూపర్‌వైజర్ల కేడర్ ఉద్యోగులను నియమించింది. ఈమేరకు తొలిసారిగా జిల్లాలోని బాపట్ల ప్రాజెక్టును ఎంచుకుని సర్వే మొదలు పెట్టారు. బాపట్లలోని 213 అంగన్‌వాడీ కేంద్రాలను కనీసంగా చూస్తే 50 మందికిపైగా ఉన్న సూపర్‌వైజర్లు పరిశీలన మొదలు పెట్టారు.

సర్వే చేపట్టేది ఇలా...

స్థానికంగా ఉన్న సూపర్‌వైజర్లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సర్వే కోసం వచ్చిన సూపర్‌వైజర్లు అందుబాటులో ఉండి సెంటర్లను చూపించాలి. వెదుళ్ళపల్లి సెక్టార్ పరిధిలో తాడికొండ మండలానికి చెందిన సూపర్‌వైజర్లు పరిశీలన చేపట్టారు. ఒక్కొక్క సూపర్‌వైజర్ కనీసం ఐదు నుంచి పది సెంటర్లను తనిఖీ చేసి అక్కడ వాస్థవాలను రికార్డు చేయాలి. పిల్లల సంఖ్య నుంచి వారికి అందిస్తున్న పౌష్టికాహారానికి వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడంతోపాటు ఒక్కొక్క చిన్నారికి అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు, గర్భిణులకు, బాలింతలకు సక్రమంగా ఆహారం అందుతుందా అని పరిశీలన చేశారు. వీటితోపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే రికార్డులను పరిశీలించి ఒక రిపోర్టును తయారు చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన పాలు అందించడం ఏమేరకు ఉందానే విషయంపై కూడా ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చూసిన విషయాలు, రికార్డులలో ఉన్న వివరాలు, వాస్థవపరిస్థితిపై నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని సర్వేకి వచ్చిన సూపర్‌వైజర్లు తెలిపారు. బాపట్లతోపాటు మిగిలిన ప్రాజెక్టులు కూడా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తతంగా షెడ్యూలు ఇచ్చారని వారు తెలిపారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలి

చైర్మన్ వెంకటపతిరాజు



కమిటీ సమావేశం పాల్గొన్న కమిటీ సభ్యులు

పిట్టలవానిపాలెం : సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేగేశన వెంకటపతిరాజు పిలుపునిచ్చారు. మంగళవారం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వసతులు ఏర్పటు చేసేందుకు ప్రభుత్వ పరగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ఇప్పటికే మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం స్త్రీల వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో కాశీవరప్రసాద్, తహసీల్దార్ చిన్నం సుధారాణి, గౌరవ సభ్యులు పెనుమెత్స వెంకటూశ్వరరాజు, అల్లూరి సాంబశివరాజు, మహిళా సమైఖ్యఅధ్యక్షురాలు సుభాషిణి, డాక్టర్ జరీనా, డాక్టర్ శ్రీపతి శివప్రసాద్, డాక్టర్ ఝాన్సీరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.


మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టు మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ
రూ.50 గదులు	–7 ఖాళీ
రూ.100 గదులు	–25 ఖాళీ
రూ.500 గదులు	–10 ఖాళీ

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–250 ఖాళీ
వసంతోత్సవం	– 200ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	–230 ఖాళీ

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

జీజీహెచ్ వైద్యసేవలు



10వ నంబరు గది–గుండెజబ్బులు
20వ నంబరు గది–మూత్రపిండవ్యాధులు
26వ నంబరు గది– యూరాలజీ
4వ నంబరు గది– ఎక్సరేపరీక్షలు
24వ నంబరు గది–రక్తపరీక్షలు
12వ నంబరు గది– అల్ట్రాసౌండ్ పరీక్షలు
2 వ నంబరు గది–ఓపీ(ఉదయం 8–11.30 గంటలవరకు)

బుధవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 29 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 43 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు సీట్లు 45 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలుసీట్లు 30 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 21 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 26 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 34 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

● తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు. ● తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి. ● ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు. ● ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి. ● ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు. ● మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు. ● రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం మంగళవారం 500.00 అడుగుల వద్ద ఉంది. ఇది 115.3100 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 636, లాసెస్‌కు 184 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 820 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 820 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 885.30 అడుగుల వద్ద ఉంది. ఇది 22.3120 టీఎంసీలకు సమానం.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 4,808 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 2,200 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 679, తూర్పు కాల్వకు 469, పశ్చిమ కాల్వకు 149, నిజాంపట్నం కాలువకు 299, హై లెవల్ చానల్‌కు 270 క్యూసెక్కుల విడుదల చేశారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి టౌన్ : తెనాలి మార్కెట్‌లో మంగళవారం టిక్కి నిమ్మకాయల కనిష్ఠ ధర రూ.1,250, గరిష్ఠ ధర రూ.1,850, మోడల్ ధర రూ.1,600 పలికింది.

రాయపూడి నిమ్మ ధరలు

తుళ్ళూరు మండలం రాయపూడి నిమ్మ మార్కెట్ లో మంగళవారం నిమ్మకాయల ధరల వివరాలిలా వున్నాయి. 50 కేజీల టిక్కీ ఫచ్చి నిమ్మకాయల ధర రూ.500 నుంచి రూ.800 వరకు పలికింది. పండు నిమ్మకాయల ధర రూ.300 నుంచి రూ.500 వరకు పలికినట్లు వ్యాపారులు తెలిపారు.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	38	దోస	10
వంకాయ	23	సొర	15
బెండ	13	పొట్ల	15
మిర్చి	24	పెద్ద చిక్కుళ్ళు	28
కాకర	13	చామ	28
బీర	18	బీట్‌రూట్	24
క్యాబేజీ	18	కీర	20
క్యారెట్	44	ఫ్రెంచిబీన్స్	58
దొండ	20	క్యాప్సికం	40
బంగాళదుంప	16	అల్లం	70
ఉల్లిపాయలు	24		
గోరుచిక్కుళ్ల	25		

కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	96, 104, 115
చికెన్ విత్ స్కిన్ :	184
చికెన్ స్కిన్‌లెస్ :	194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.2°/24.6°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్ట్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ట్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్–ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్–3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

ప్రాణాలకైనా తెగిస్తాం..

- ఇళ్లు కూల్చనివ్వబోమన్న లెనిన్‌నగర్ మహిళలు
- నివాసాల కూల్చివేతలను అడ్డుకుని నిరసన
- రెవెన్యూ సిబ్బంది, పోలీసుల రంగ ప్రవేశం




కూల్చివేతను అడ్డుకుంటున్న మహిళలు, ఆందోళన చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

పిడుగురాళ్ల : కూలీనాలీ చేసుకుని ఏళ్ల తరబడి పైసా పైసా పొదుపు చేసి నిర్మించుకున్న ఇళ్లను ఇప్పుడు ప్రభుత్వం కొత్తవి కట్టిస్తామంటూ కూల్చేయడం దుర్మార్గమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని లెనిన్‌నగర్‌లో ఎన్టీఆర్ గృహ పథకం ద్వారా జీ+3 గృహాలు నిర్మిస్తామంటూ ఉన్న ఇళ్లను తొలగించేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా నాలుగైదు రోజులుగా లెనిన్‌నగర్‌లో నిర్మించుకున్న పునాదులను పొక్లెయిన్లతో తొలగించారు. ఈ క్రమంలోనే మంగళవారం పొక్లెయిన్లతో ఇళ్లను తొలగించేందుకు రావడంతో లెనిన్‌నగర్‌వాసులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. తాము నిర్మించుకున్న గూడును నిర్వీర్యం చేయడాన్ని సహించుకోలేక పొక్లెయిన్లకు అడ్డుపడ్డారు. మహిళలు పొక్లెయిన్లపైకి ఎక్కి ఇళ్లను కూల్చితే తమ ప్రాణాలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో పొక్లెయిన్‌ను నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు హుటాహుటిన చేరుకున్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్నంత మాత్రాన ఇళ్లు కూల్చకుండా ఉండబోమని చెప్పారు. పట్టా లేని ఇళ్లను కూల్చాలని ఆదేశాలు ఉన్నాయని స్థానికులకు తెలపడంతో కాలనీవాసులు మరింత భయానికి లోనయ్యారు. ఆందోళన చేస్తున్న మహిళలకు ఎస్‌ఐ రవీంద్రబాబు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. చివరకు ఇళ్లు కూల్చకుండా ఉండాలంటే తహసీల్దారు వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని, ఇలా గొడవ చేయవద్దంటూ కోరారు. మహిళల ఆందోళనతో ఇళ్ల కూల్చివేత కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే కాలనీలో సుమారు నాలుగైదు వందల ఇళ్లను కూల్చివేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

ఒక్క ఇల్లు కూడా తొలగించడానికి వీల్లేదు..



లెనిన్‌నగర్‌లో ఇరవై ఏళ్లుగా ఇళ్లు వేసుకుని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాల్సిందే. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో 388 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు, ఇళ్లు వేసుకుని నివసిస్తున్న ప్రతి పేదవాడికి పట్టా మంజూరు చేస్తామని సర్కారు ప్రకటించింది. దాని ప్రకారం లెనిన్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేయాలి. వంద గజాల్లోపు ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా పట్టాలు ఇస్తామని, 101 నుంచి 250 గజాల్లోపు వారికి 15 శాతం రుసుము, 251 నుంచి 500 గజాల వరకు స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న వారి నుంచి 30 శాతం రుసుము వసూలు చేసి పట్టాలు అందిస్తామని ఆ ప్రభుత్వ జీవోలో స్పష్టంగా ఉంది. దాని ప్రకారం ఇక్కడ ఒక్క ఇంటిని కూడా కూల్చడానికి వీల్లేదు. దీనిపై అవసరమైతే హైకోర్టును కూడా ఆశ్రయిస్తాం. పేదలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. పేదల కష్టాలను తొలగించేందుకు ఎంతవరకైనా పోరాడతాం.

– కాసు మహేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

ఈనెల 9న కళాశాల బస్సు ప్రమాదంలో గాయపడిన బాలిక



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న తేజశ్వని (ఫైల్)

ఫిరంగిపురం (తాడికొండ) : రోడ్డు ప్రమాదానికి గురై ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కళాశాల విద్యార్థిని మృతి చెందిన ఘటన ఫిరంగిరంలోని కొత్తపేటలో మంగళవారం జరిగింది. ఈనెల 9న ఫిరంగిపురం నుంచి నరసరావుపేటకు 15 మంది విద్యార్థినులతో వెళ్తున్న చైతన్య జానియర్ కళాశాల బస్సును ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ చక్కర్లు కొడుతూ వచ్చి సినీ ఫక్కీలో బస్సును ఢీకొట్టి, ఐదుగురు విద్యార్థినులు గాయాలపాలైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో గాయపడిన విద్యార్థినులను వెంటనే 108 వాహనంలో జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. అయితే, కొత్తపేటకు చెందిన పామిశెట్టి తేజశ్వని (16) తల భాగంలో గాయం కావడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో ఆమె తల్లిదండ్రులు గుంటూరులోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి అక్కడ చికిత్స పొందుతూ తేజశ్వని మంగళవారం మృత్యువు ఒడిలో చేరింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

కొత్తపేటలో విషాదం..

తేజశ్వని మృతి విషయం తెలియడంతో కొత్తపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్వగృహానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు వచ్చి తేజశ్విని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా, మృతురాలి తల్లిదండ్రులైన జోజప్ప, శౌరీలుకు ఇద్దరు కుమార్తెలు. తేజశ్వని చిన్న కుమార్తె కావడంతో అల్లారుముద్దగా పెంచారు. ఇంటి వద్దనే కిరాణా షాపు నడుపుకొంటున్న జోజప్ప తన కూతుళ్ళను ఉన్నత చదువులు చదివిస్తానంటూ చెపుతుండేవాడని స్థానిక మహిళలు గుర్తు చేసుకున్నారు.

త్రిపురాపురంలో రంగురాళ్లు

స్వాధీనం చేసుకున్న అధికారులు



అధికారులు స్వాధీనం చేసుకున్న రంగు రాళ్లలో కొన్ని..

నకరికల్లు (సత్తెనపల్లి) : రహస్య ప్రదేశంలో అక్రమంగా నిల్వ ఉంచిన రంగురాళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని త్రిపురాపురం గ్రామంలో ఒక ఇంట్లో దాచి ఉంచిన రంగురాళ్ల విషయం మంగళవారం చర్చనీయంశంగా మారింది. గడిబోయిన కొండలుకు చెందిన ఇంట్లో రంగురాళ్లు ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ ఎం.లీలాసంజీవకుమారి, ఆర్‌ఐ షేక్ జానీబాషా హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. సుమారు 15 బస్తాల్లో 300 కిలోలకు పైగా రంగు రాళ్లను గుర్తించారు. వివిధ రకాల రంగుల్లో, అద్దంలా అటూఇటూ కన్పిస్తున్న రాళ్లు లభ్యమయ్యాయి. వాటిని దాచిన వ్యక్తిని విచారించారు. ఎక్కడ నుంచి వచ్చాయి, వీటిని దేనికి ఉపయోగిస్తారు వంటివి తెలుసుకుని జియలాజికల్ అధికారులకు సమాచారం చేరవేశారు. దాచేపల్లి నుంచి గ్రామానికి వచ్చిన జియాలజిస్ట్ సదరు రాళ్లను స్వాధీనం చేసుకున్నారు. ల్యాబ్‌కు పంపించి పరీక్షించేందుకు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మైనింగ్ అండ్ జియాలజి అధికారి షరీఫ్ మాట్లాడుతూ దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు.

పది బస్తాల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

అచ్చంపేట (పెదకూరపాడు) : స్థానిక కిరాణా దుకాణాలపై దాడులు నిర్వహించి 10 బస్తాల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ షేక్ మౌలా షరీఫ్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. స్థానిక కిళ్లీ, బడ్డీ, కూల్‌డ్రింక్స్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన జి.రామకృష్ణ దుకాణంలో ఉన్న 10 బస్తాల గుట్కా ప్యాకెట్ల నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.1.40 లక్షలు ఉంటుందని ఎస్‌ఐ తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

భార్యను హత్య చేసిన వ్యక్తి

కుటుంబ కలహాల నేపథ్యంలో ఘటన



సునంద (ఫైల్)

అమరావతి (పెదకూరపాడు) : మండల పరిధిలోని ధరణికోట అంబేడ్కర్ కాలనీలో మంగళవారం ఓ వివాహిత హత్యకు గురైన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మండెపూడి సునందకు మంగళగిరికి చెందిన నీలాంబరంతో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. సుమారు ఏడేళ్ల క్రితం అనారోగ్యంతో నీలాంబరం మరణించటంతో సునంద తన తల్లిగారి ఊరైనా ధరణికోటలో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సత్తెనపల్లి రూరల్ మండలం కొర్రపాడుకు చెందిన బత్తుల బాలశౌరితో పరిచయమైంది. ఇద్దరూ సహ జీవనం సాగిస్తున్నారు. కొన్ని రోజులుగా వీరిద్దరికి వివాదాలు ఏర్పడి తగాదాలు పడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో తగాదా పడుతుండగా బాలశౌరి ఆవేశంతో రిపేరు కోసం ఊడదీసిన రెక్కలు లేని సీలింగ్ ఫ్యాన్ డ్రమ్‌తో సునంద (32) తలపై పలుమార్లు మోదాడు. దీంతో తలపై బలమైన గాయాలై సునంద రక్తపు మడుగులో పడి అక్కడికక్కడే మృతి చెందింది. బాలశౌరి కోసం పోలీసులు వెతుకుతున్నారు. సునందకు 15 ఏళ్ల వయసున్న ఓ కూతురు ఉంది. మృతురాలి తండ్రి మేరిగ మరియదాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమరావతి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని సీహెచ్‌సీకి తరలించారు. బాలశౌరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేరస్తులపై నిరంతర నిఘా..

రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు



మాట్లాడుతున్న రూరల్ ఎస్పీ వెంకటప్పల నాయుడు

గుంటూరు ఈస్ట్ : నేరాలను నియంత్రించేందుకు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని రూరల్ ఎస్పీ సీహెచ్. వెంకటప్పల నాయుడు సూచించారు. ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఆయన జిల్లా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ పరిధిలో ఉన్న బోరు బావులను పూడ్చని వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి దొంగతనాలను అరికట్టడానికి కృషి చేయాలన్నారు. రాత్రి పూట గస్తీ ప్రణాళికబద్ధంగా నిర్వహించి పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని చెప్పారు. అనుమానితుల వివరాలు, ఫోన్ నెంబర్లు సేకరించాలని ఆదేశించారు. ఎస్పీ పోలీస్ స్టేషన్‌లను సందర్శించినప్పుడు 'మీతో మీ ఎస్పీ' కార్యక్రమం నిర్వహిస్తారని, ఈ సమాచారాన్ని ఆ ప్రాంత ప్రజలందరకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలన్నారు. బెల్ట్ షాపులు, మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ సూరిబాబు, డీఎస్పీలు మధుసూదనరావు, రమణమూర్తి, నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బైక్‌ను వెనుక నుంచి ఆటో ఢీకొట్టడంతో ఘటన



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బైక్



ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన చంద్రమౌళి

ఆత్మకూరు (మంగళగిరి) : మండలంలోని ఆత్మకూరు గ్రామం హ్యాపీ క్లబ్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరుకు చెందిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు ముగ్ధాస్ నగర్‌కు చెందిన కాళహస్తి చంద్రమౌళి (20) విజయవాడలోని ఓ కంప్యూటర్ సంస్థలో శిక్షణ పొందుతున్నాడు. రోజూలాగే మంగళవారం విజయవాడలో శిక్షణ అనంతరం తన ద్విచక్రవాహనంపై గుంటూరు బయలుదేరాడు. ఆత్మకూరు హ్యాపీక్లబ్ వద్దకు వచ్చే సరికి వెనుక వస్తున్న ఆటో ఢీకొట్టింది. వాహనంతో సహా చంద్రమౌళి కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. 108లో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శాపం.. 'ఫలితాల' జాప్యం!

విడుదల కాని డైట్‌సెట్ ఫలితాలు
- రెండు నెలలుగా విద్యార్థుల నిరీక్షణ
- డిగ్రీలో చేరని వైనం
- ఏడాది నష్టపోయే ప్రమాదం
- ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు


జిల్లా విద్యాశిక్షణ కేంద్రం (డైట్ కళాశాల)

యడ్లపాడు : డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ (డీఈడీ) కోర్సులో చేరాలనుకున్న వారికి నిరీక్షణే మిగిలింది. డైట్‌సెట్ ప్రవేశ పరీక్షలు రాసి నెలలు గడుస్తున్నా ఫలితాలు ప్రకటించకపోవడంతో అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. ప్రభుత్వం విద్యారంగంపై తీవ్ర అలసత్వం వహిస్తుందనడానికి ఈ ఫలితాల వెల్లడి నిదర్శనంగా నిలుస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. 2017–18 విద్యాసంవత్సరం మొదలై ఇప్పటికే మూడు నెలలు కావస్తోంది. అయితే డైట్‌సెట్ ఫలితాల విడుదలపై స్పష్టత లేకపోవడంతో ఈ ప్రవేశ పరీక్షలు రాసిన అభ్యర్థులు డిగ్రీలో చేరకుండా రెండు నెలలుగా ఎదురు చూస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల మంది నిరీక్షణ..

ఈ ఏడాది జూన్ 6 నుంచి 9వ తేదీ వరకు డైట్‌సెట్ ప్రవేశ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. జిల్లా వ్యాప్తంగా 3,900 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల మంది పరీక్షలను రాశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ప్రకాశం జిల్లాలో డీఈడీ కళాశాలలు 120 ఉన్నాయి. మన జిల్లాలో ప్రభుత్వ డైట్ కళాశాలతో పాటు ప్రైవేటు డీఈడీ కళాశాలలు 61 ఉన్నాయి. ఆయా కళాశాలల్లో మొత్తం 3,600 మొదటి సంవత్సరం డీఈడీ సీట్లు ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రవేశ పరీక్షల ఫలితాలతో పాటు అభ్యర్థులకు ర్యాంక్ కార్డులను ఇచ్చినట్లయితే డైట్‌సెట్ ర్యాంకుల ఆధారంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ఆయా సీట్లను భర్తీ చేయాల్సిన ప్రక్రియ ఇప్పటికే ముగిసి ఉండేది. అయితే ఇప్పటి వరకు తెలుగు, ఉర్దూ మీడియంలో మాత్రమే బోధన అవకాశం ఉన్న డీఈడీ కోర్సును ఈ విద్యాసంవత్సరం నుంచి ఆంగ్లమాధ్యమంలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది.

ఫలితాలు రాక అయోమయం

ఆన్‌లైన్ పరీక్ష కావడంతో మూల్యాంకనం సత్వరమే పూర్తిచేసి జూన్ నెలాఖరుకు ఫలితాలు రావాల్సి ఉంది. కానీ నేటికీ వాటిని ప్రకటించలేదు. ఒక వేళ డైట్‌సెట్‌లో సీటు రానిపక్షంలో ఏడాది విద్యాసంవత్సరం నష్టపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సీట్లు భర్తీ పూర్తయింది. పొరపాటున ఫీజు చెల్లించి ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేరిన తర్వాత డీఈడీ సీటు వస్తే కట్టిన ఫీజు వెనక్కురాదన్న భయంతో డిగ్రీలో చేరడం లేదు.

ఇలా డైట్‌సెట్ పరీక్షలు రాసిన అభ్యర్థుల పరిస్థితి అగమ్యగోచరంలా తయారైంది. ప్రభుత్వం సత్వరమే స్పందించి ఫలితాల వెల్లడించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

డైట్‌సెట్‌కు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి



డైట్‌సెట్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. షెడ్యూల్డ్ ప్రకారంగా ఆగస్టు 1 నుంచే క్లాసులు ప్రారంభం కావాలి. భావి పౌరులను సుశిక్షితులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ శిక్షణ కోర్సును పక్కాగా నిర్వహించేందుకు ఇంటర్, పదో తరగతి మాదిరిగా ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి నియామకాలను చేపట్టాలి.
– వీవీ శ్రీనివాస్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు

ఫలితాలు తక్షణమే ప్రకటించాలి



ప్రాథమిక విద్య బోధన అందించే ఉపాధ్యాయులను తయారు చేసే ఈ కోర్సుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. వెంటనే డైట్ సెట్ ఫలితాలు, ర్యాంకులు ప్రకటించి అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలి. అకడమిక్ టైం టేబుల్ సక్రమంగా అమలు కావడం లేదు.
– షేక్ షావలి, ఏపీటీజీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్

ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు



డైట్‌సెట్ ప్రవేశ పరీక్షల ఫలితాల విషయం ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. త్వరలోనే వస్తాయని భావిస్తున్నాం. కౌన్సెలింగ్ అంతా పూర్తి చేసుకుని సెప్టెంబర్ 16 నుంచి డీఈడీ క్లాసులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇంగ్లిష్ మీడియం ఈ ఏడాది నుంచే మొదలవుతుంది.
–ఎస్.రఘుకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.1.90 కోట్లు


కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గమ్మకు హుండీల ద్వారా రూ.1,90,16,127 మేర ఆదాయం సమకూరింది. అమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు, మొక్కుబడులను మంగళవారం మహామండపంలోని మొదటి అంతస్తులో లెక్కించారు. 21 రోజులకుగాను రూ.1.90 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. 685 గ్రాముల బంగారం, 6.430 కిలోల మేర వెండి లభ్యమైందని తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, భక్తజన సేవకులు పాల్గొన్నారు.

శ్రావణంలో విదేశీ డాలర్ల వెల్లువ

శ్రావణ మాసంలో అమ్మవారికి విదేశీ భక్తుల నుంచి భారీగా విరాళాలు అందాయి. మంగళవారం జరిగిన హుండీ లెక్కింపులో భారీగా విదేశీ కరెన్సీ లభ్యం కావడం విశేషం. యూఎస్‌ఏ డాలర్లు 478, ఆస్ట్రేలియా డాలర్లు 55, సౌదీ అరేబియా రియాన్లు 76, సింగపూర్ డాలర్లు 25, బైసా (సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్) 400, యూఏఈ కరెన్సీ 103, నేపాల్ రూపీ 50, ఇరాక్ దినార్లు 1000, బంగ్లాదేశ్ కరెన్సీ 100, ఆఫ్రికా కరెన్సీ 50 లభ్యమయ్యాయి.

అమ్మవారి సేవలో శివగంగ శారద పీఠాధిపతి


పురుషోత్తమ భారతికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శృంగేరీ శివగంగ శారదా పీఠాధిపతి పురుషోత్తమ భారతీమహాస్వామి మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన పురుషోత్తమ భారతీ మహాస్వామిని వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా, ఆలయ ఈవో సూర్యకుమారి సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం ఆశీర్వచన మండపంలో అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం ఆలయ ఈవో సూర్యకుమారి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

అడిగేవాళ్లు లేరనుకుంటున్నారా?

- సినీ మాల్స్‌లో ప్రజా ఫిర్యాదుల కమిటీ తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- ప్రజా ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ కనకదుర్గ



ట్రెండ్‌సెట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల కమిటీ సభ్యులు

విజయవాడ సెంట్రల్ : 'వాటర్ బాటిల్ రూ.50కు కొనాలా?. ఇంటి దగ్గర నుంచి తెచ్చుకొనే వాటర్ బాటిల్స్‌ను ఎందుకు అనుమతించరు. లేడీస్ టాయ్‌లెట్స్ సమీపంలో క్యాంటీన్లు ఏర్పాటు చేశారు.. ఇది పద్ధతేనా. అడిగేవాళ్లు లేరనుకుంటున్నారా?. అడ్డగోలు దోపిడీని సహించేది లేదు' అంటూ నగరపాలక సంస్థ ప్రజా ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ గుర్రం కనకదుర్గ సినీమాల్స్ నిర్వాహకులపై మండిపడ్డారు. మంగళవారం కమిటీ సభ్యులతో కలిసి ట్రెండ్‌సెట్, పీవీపీ థియేటర్స్‌లో తనిఖీలు చేశారు. ఇంటి వద్ద నుంచి వాటర్ బాటిల్స్ తెచ్చుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. థియేటర్స్‌లోకి వాటిని అనుమతించకపోతే చర్యలు చేపడతామని హెచ్చరించారు. అధిక ధరలకు వాటర్ బాటిల్స్, తినుబండారాలు కొనుగోలు చేయలేక మధ్య తరగతి వర్గాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తినుబండారాలు నాశిరకంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. థియేటర్లలో ప్రేక్షకులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఆహార పదార్థాలు, కూల్‌డ్రింక్స్‌ను నిర్దేశిత ధరలకే విక్రయించాలని ఆదేశించారు. లేడీస్ టాయ్‌లెట్స్ సమీపంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను వెంటనే తొలగించాల్సిందిగా చెప్పారు. ప్రేక్షకులకు థియేటర్స్ యాజమాన్యం నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రజాఫిర్యాదుల కమిటీ దృష్టికి తేవాల్సిందిగా సూచించారు. కమిటీ సభ్యురాలు సుకాశి సరిత, హెల్త్ ఆఫీసర్ రామ కోటేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌండ్ బాక్సులు పెట్టనివ్వలేదని విద్యార్థుల ఆందోళన

ట్రిపుల్ ఐటీలో నాలుగు రోజులుగా నడుస్తున్న వ్యవహారం


ట్రిపుల్ ఐటీలోని పరిపాలన భవనం వద్ద బైఠాయించిన విద్యార్థులు

నూజివీడు : ట్రిపుల్ ఐటీలోని మెస్‌ల వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనాల సమయంలో సౌండ్‌బాక్సులకు అనుమతి ఇవ్వలేదని చెప్పి ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఆందోళనకు దిగడం చర్చనీయాంశమైంది. వినాయక చవితి సందర్భంగా ట్రిపుల్ ఐటీలోని మెస్‌ల వద్ద నాలుగు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాల నిమజ్జనను ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించి సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిని అడగగా అధికారులు ఇవ్వలేదు. అయినప్పటికీ విద్యార్థులు సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేశారు. దీంతో స్టూడెంట్ వెల్ఫేర్ అధికారులు సౌండ్‌బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో విద్యార్థులు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించలేదు. ఇదే సమయంలో మెస్‌లలోకి వెళ్తుంటే కొందరు ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు తమ పట్ల అనుచితంగా వ్యవహరించారంటూ బాలికలు స్టూడెంట్ వెల్ఫేర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. ఈ క్రమంలో రెండు రోజులుగా విద్యార్థులు ఆందోళనలకు దిగుతున్నారు. మంగళవారం కూడా పరిపాలన భవనం బైఠాయించారు. దీంతో వీసీ ఆచార్య వి.రామచంద్రరాజు పలువురు విద్యార్థులతో చర్చించారు. క్రమశిక్షణ హద్దు దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని వీసీ స్పష్టం చేసినట్లు సమాచారం.

విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ బంగార్రావు మృతి


డాక్టర్ సీహెచ్ బంగార్రావు

లబ్బీపేట : సిద్ధార్థ వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేసిన డాక్టర్ సీహెచ్ బంగార్రావు(62) మంగళవారం ఆకస్మికంగా మరణించారు. మొగల్రాజపురంలోని తమ నివాసంలో ఉండగా, ఉదయం తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగా తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వ సర్వీసులో దీర్ఘకాలం పనిచేసిన డాక్టర్ బంగార్రావు మంచి గుర్తింపు పొందారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ సౌమ్యుడిగా పేరుప్రఖ్యాతలు పొందారు. విజయవాడ, వరంగల్, గుంటూరు వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్‌గా పనిచేసి 2014లో ఉద్యోగ విరమణ పొందారు. డాక్టర్ బంగార్రావు భార్య మస్తానమ్మ సైతం ప్రభుత్వాస్పత్రిలో దీర్ఘకాలంపాటు స్టాఫ్ నర్సుగా పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందారు. ఆయన మరణం పట్ల ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.చక్రధర్‌రావు, మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కంచర్ల సుధాకర్, ఆర్‌ఎంవో డాక్టర్ జి.రవికుమార్ తమ సంతాపం తెలియజేశారు.


పి.దివ్యకుమారి, చుట్టుగుంట, గుంటూరు


నిరంజన్‌గుప్తా, గంగానమ్మపేట, తెనాలి


డి.పురుషోత్తమరావు, పాత గుంటూరు



కేటేశ్వరరావు, నగరం


జి.రమాదేవి, సాంబశివపేట

జయ జయ శుభకర వినాయకా!

రసాయనాలు, విషవాయువులు, వ్యర్థాలతో పంచభూతాలు విషతుల్యమవుతున్నాయి. జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. పర్యావరణానికి మేలు చేసే విధంగా జరుపుకోవాల్సిన గణేష్ ఉత్సవాలు కూడా ప్లాస్టిక్, రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌మయంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహారాధనను ప్రోత్సహించేందుకు 'కార్పొరేట్ వెంచర్స్' ఆధ్వర్యంలో 'సాక్షి'- 'సెల్ఫీ విత్ గణేశా' పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మట్టి వినాయకులతో భక్తులు దిగిన సెల్ఫీలను పత్రికలో ప్రముఖంగా ప్రచురిస్తోంది. వాటిలో కొన్ని.. – సాక్షి, గుంటూరు




అశోక్, నరసరావుపేట




పి.వై.ఎస్.కృష్ణ, సంగటిగుంట, గుంటూరు


తరుణ్‌తేజ్, బాపట్ల


కృష్ణా, బాపట్ల


టి.తారకబ్రహ్మచారి, కంభంపాడు, మాచర్ల మండలం


సంయుక్త, కొరిటపాడు, గుంటూరు

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9177161717కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సోలేషన్ బహుమతులు అందుకోండి.


వి.వేణుగోపాల్‌రెడ్డి, పొన్నపల్లి, చెరుకుపల్లి



సమాజ గతికి.. ఉన్నతికి.. చైతన్యం జ్వాల వ్యాప్తికి ఎందరో మహానుభావులతో పాటు అద్భుత రచనలు.. సినిమాలు.. నాటకరంగం ఎంతో దోహదపడ్డాయి. కొత్తదనం వచ్చిచేరే కొద్ది.. పాతది మరుగునపడటం చూస్తూనే ఉంటాం. నూటపాతిక వసంతాల వయసుగల కన్యాశుల్కం నాటకం కొత్త చరిత్ర సృష్టించింది. ఓ దురాచారాన్ని తీవ్ర స్థాయిలో వ్యంగ్యంగా ఎండగట్టి ఇప్పటికీ నిత్య నూతనంగా జనం మదిలో చెరగని ముద్రవేసిన అపురూప నాటకం. ఈ నాటకం వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గుంటూరు జిల్లా ముద్దుబిడ్డల విశేషాల సమాహారం 'సాక్షి' పాఠకుల కోసం.




నాటకంలోని సన్నివేశం

చరితకు సాక్ష్యం కన్యాశుల్కం

- వ్యంగ్య చారిత్రక ఇతిహాసం
- 125 ఏళ్లు పూర్తిచేసుకున్న కన్యాశుల్కం నాటకం
- ఈ నాటక ప్రచారానికి దోహదపడ్డ జిల్లా వాసుల గురించి..

తెనాలి : మహాకవి గురజాడ అప్పారావు రాసిన తొలి సాంఘిక నాటకం 'కన్యాశుల్కం' తెలుగు నాటకరంగ చరిత్రలో ఒక వ్యంగ్య చారిత్రక ఇతిహాసం. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్త మోత్తమ రచనల్లో ఒకటి. నూట పాతికేళ్లుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఈ నాటక వ్యాప్తిలో జిల్లా వాసుల కృషి ఎంతో ఉంది. ఆ విశేషాలివి..




'అబ్బూరి' కృషి అపూర్వం

ప్రజలకు సన్నిహితంగా ఉన్నటువంటి భాషలో, తెలుగు సంస్కారంలో ఉన్న దైన్యాన్ని, మాలిన్యాన్ని, కుట్రల్ని, కుహకాల్ని, ఆశని, నిరాశని చిత్రించటంలో ఈ నాటకాన్ని మించింది ఇంకోటి లేదు.. నేడే కాదు, రేపటి క్కూడా ఇది ఆడదగినది.. చూడదగినది' అని తెనాలి సాహితీవేత్త, తొలితరం భావకవి, నటుడు అబ్బూరి రామకృష్ణారావు కొన్ని దశాబ్దాల కిందట అన్న మాట వాస్తవమైంది. కన్యాశుల్కం నాటకాన్ని వ్యాప్తి చేయటంలో ఆయన కృషి విస్మరించ వీలులేనిది. వాడుక భాషలోని కన్యాశుల్కం నాటకం ప్రదర్శనయోగ్యం కాదనే భావనతో దశాబ్దంపైగా స్తబ్దతగా ఉండిపోయింది. అబ్బూరి రామకృష్ణారావు 1932లో కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శనకు అనుకూలమైన సమయానికి కుదించి రాశారు. ఆ కూర్పుతో రాష్ట్రంలోని పలు ప్రదేశాల్లో వందకుపైగా ప్రదర్శనలిచ్చి, తెలుగు ప్రేక్షకుల్లో వ్యాప్తి చేశారు. రామకృష్ణారావు తర్వాత తెనాలికే చెందిన రంగస్థల ప్రముఖుడు ఏఆర్ కృష్ణ తనదైన శైలితో మార్పులు చేసుకుని ప్రదర్శించారు. వాస్తవానికి తెనాలిలో కన్యాశుల్కం పూర్తినాటకాన్ని 1924లోనే ప్రదర్శించారు. ఆనాడు ప్రముఖ రంగస్థల నటులు ప్రధాన పాత్రల్లో నటించారు. పద్మశ్రీ అవార్డుగ్రహీత స్థానం నరసింహారావు మధురవాణి పాత్రలో జీవించారు. బుల్లితెర వ్యాప్తిలోకి వచ్చాక 2006లో చెన్నైలో స్థిరపడిన తెనాలికి చెందిన పారిశ్రామికవేత్త మల్లాది సచ్చిదానందమూర్తి కన్యాశుల్కం పూర్తి నాటకాన్ని టీవీ సీరియల్‌గా తీశారు. 13 వారాలపాటు ప్రముఖ మాటీవీలో ప్రసారమైంది. గిరీశంగా గొల్లపూడి మారుతీరావు, మధురవాణిగా జయలలిత నటించారు.

అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే..

గురజాడ 150వ జయంతికి ఈ నాటకం మరో మలుపు తీసుకుంది. విజయనగరంలోని నవయుగ ఆర్ట్స్ సంస్థ గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకాన్ని ఎటువంటి మార్పులు, కత్తిరింపులు లేకుండా యథాతథంగా 2012 సెప్టెంబరు 21న విశాఖలో ప్రదర్శించారు. ప్రేక్షకులు ఆదరించటంతో గత మార్చిలో గుంటూరుతో కలిపి తొమ్మిది సార్లు ప్రదర్శించారు. నటీనటులు 45 మందికాగా, సాంకేతిక నిపుణులు, సహాయకులు మరో 20 మంది ఉంటారు. రెండు విరామాలతో మధ్యాహ్నం 2 గంటల్నుంచి రాత్రి 10 గంటల వరకు నడిచే ఈ ప్రదర్శనకు అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే. కన్యాశుల్కం నాటక జైత్రయాత్రకు సారథులిద్దరూ జిల్లా వాసులు కావటం మరో విశేషం. నాటక దర్శకుడు శొంఠినేని కిశోర్ స్వస్థలం చిలకలూరిపేట దగ్గర్లోని లింగారావుపాలెం. లింగారావుపాలెంలో 'కొండవీటి కళాపరిషత్'తో నాటకాల్లో నటన, దర్శకత్వం, నిర్వాహక బాధ్యతల్లో కొనసాగుతున్న కిశోర్, 1979లో ఆర్టీసీలో ఉద్యోగంతో విజయనగరం వెళ్లారు. 1985లో 'తెలుగు విజ్ఞాన పీఠం' రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో ద్వితీయ బహుమతిని పొందారు. 2004లో దుర్యోధన పాత్రలో వీరు నటించి, దర్శకత్వం వహించిన 'వీరాభిమన్య' పద్య నాటకానికి మూడు నంది బహుమతులు లభించాయి. విజయనగరంలో సాహిత్య ప్రముఖుడు చలసాని ప్రసాద్, 'వెలుగు' రామినాయుడు సూచనపై 150వ జయంతికి విశాఖలో పూర్తినాటకాన్ని వేశారు. రిహార్సల్స్ కోసం విజయనగరంలోనే రూ.5 వేల అద్దెకు ఇల్లు తీసుకుని చలసాని సూచనతో 'కన్యాశుల్కం' అని పేరు పెట్టాం' అని కిశోర్ గుర్తుచేసుకున్నారు. ఎంఆర్ఐ స్కానింగ్ టెక్నాలజిస్ట్‌గా అప్పుడు విజయనగరంలో ఉంటున్న గుంటూరు జిల్లా వాసి విష్ణుమొలకల రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.



అబ్బూరి రామకృష్ణారావు



శొంఠినేని కిశోర్



విష్ణుమొలకల రామకృష్ణ



మల్లాది సచ్చిదానందమూర్తి

పెద్దలతో పాటు యువత మెచ్చిన 'కన్యాశుల్కం'..

ప్రదర్శించిన అన్నిచోట్లా అద్భుతమైన స్పందన రావటం నాటి రామకృష్ణారావు చేసిన వ్యాఖ్యలు నిజమనిపించాయి. పెద్దవాళ్లకు ఎటుతిరిగి నాటకం నచ్చుతుంది.. యువతరం కూడా దీన్ని ఎంజాయ్ చేయటం గొప్ప విషయమని కిశోర్ అన్నారు. అమెరికాలోని తెలుగు సంస్థలు సమయాన్ని తగ్గించి ప్రదర్శించమని కోరినా, నాటకం ఔచిత్యం దెబ్బతింటుందనీ, లింకులు తెగిపోతాయన్న భావనంతో అంగీకరించలేదని చెప్పారు. రిటైరై ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న కిశోర్, ప్రజాదరణ ఉన్నంతవరకు కన్యాశుల్కం పూర్తి నాటకాన్నే ప్రదర్శిస్తామని చెప్పారు.



సీఎం చంద్రబాబు నుంచి పురస్కారం అందుకు

తెలుగు

శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసా

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషా వైభవానికి
అందరూ కృషి చేయాలని శాసన సభ ఉపసభాప
మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్ర
ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తం
వ్యవహారిక భాషా ఉద్యమ సారధి గిడుగు రామ
పంతులు 154వ జయంతి వేడుకలను తుమ్మలప
క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా ని
హించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాల
సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాషకు ది
నిర్దేశం చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి
పంతులని కొనియాడారు. వ్యవహారిక భాషా ప్రా
ఖ్యతను లోకానికి చాటడంలో ఆయన చేసిన కృ
చరిత్ర మరువదని వివరించారు. భాషా సాంస్కృ
శాఖ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ
తెలుగు భాషాభివృద్ధికి మేధావుల సలహాలు తీస
కుంటామని చెప్పారు. సంగీత విద్వాంసురాలు క



పి.రమేష్‌నారాయణ



రాధేయ

ఆర్చరీ 'కాంపౌండ్ క్యాటగిరీ'లో అవార్డు అందుకున్న ప్రథమ మహిళ.. దక్షిణ భారతదేశంలో ఆర్చరీలో అర్జున అవార్డు అందుకున్న తొలి క్రీడాకారిణి.. ఒకే క్యాలెండర్ ఇయర్‌లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో గెలుపొందిన ఏకైక బాలిక.. నాలుగేళ్ల వయస్సులోనే కృష్ణా నదిలో 5 కిలోమీటర్లు ఈత కొట్టి లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన ఘన చరిత్ర.. ఏడేళ్లుగా భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్న కీర్తి.. ఇవన్నీ కలిస్తే జ్యోతిసురేఖ. క్రీడల్లో కాంతిరేఖ అయిన ఈ చిన్నది ఆగస్టు 29న న్యూఢిల్లీలో అర్జున అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా జ్యోతిసురేఖ తన అంతరంగాన్ని ఆవిష్కరించింది. 'సాక్షి'తో పంచుకుంది.


...ంటున్న అనంతపద్మనాభరావు


వేంపల్లి షరీఫ్


చందు సుబ్బారావు


శంకరనారాయణ


విహారి (కృష్ణా జిల్లా)


జి.దామోదరనాయుడు


మహాదేవమణి


ఈమని శివనాగిరెడ్డి

అందరితో వెలుగు

...ాద్
...తి
...దేశ్
...గా
...ముర్తి
...ల్లి
...ర్వ
...గ్గొన్న
...దిశా
...్తి
...ాము
...షిని
...ృతిక
...ు
...కన్యాకు


మాట్లాడుతున్న బుద్ధప్రసాద్, వేదికపై సీఎం చంద్రబాబు

మారి రూపొందించిన అమరావతి గీతం జొన్నవిత్తుల రాయగా అమరావతి నూతన రాగం సీడీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్ సలహాదారుడు డాక్టర్ పరకాల ప్రభాకర్, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

కార్యక్రమం ప్రారంభంలో ప్రజానాట్య మండలి కళాకారులు రాజేష్ బృందం తెలుగు భాషావిశిష్టతపై పాటలు పాడారు. ఆనంద్ నిర్వహించిన మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ ఆకట్టుకుంది. నాట్యాచార్యుడు సప్తా శివకుమార్ బృందం స్వాగత నృత్యంతో పాటు తెలుగు భాషా వైభవం చాటేలా నృత్యాలు ప్రదర్శించారు.

భాషా వైభవాన్ని చాటిన పద్యవాద్య కచేరీ

భాషావేత్త జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు నిర్వహించిన పద్యవాద్య కచేరీ భాషా వైభవాన్ని చాటింది.

పురస్కారాల ప్రదానం

రాష్ట్రంలోని 13 జిల్లాలు, హైదరాబాద్, చెన్నై ప్రాంతల నుంచి తెలుగు భాష కోసం కృషి చేసిన భాషాకోవిదులను ప్రభుత్వం పురస్కారాలతో సత్కరించింది.

తడబడ్డ సీఎం, మంత్రి అఖిలప్రియ

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కృష్ణా జిల్లా చైర్‌పర్సన్ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అని ప్రస్తావించగా, మంత్రి అఖిలప్రియ గిడుగు రామమూర్తి పంతులు పేరును గిడుగు మూర్తిగా ప్రస్తావించారు.


రామతీర్థ


ద్రావిడదేశం కృష్ణారావు


వి.రామారావునాయుడు


కృష్ణాజీ


మల్లిపురం జగదీష్


గూటం స్వామి


సత్యనారాయణమూర్తి


కె.విమలకుమారి (కృష్ణా)


దుబ్బలదాసు


సవ్వప్పగారి ఈరన్న


పి.బాలాజి


జూపల్లి ప్రేమ్‌చంద్





డి.మస్తానమ్మ


కె.రాజారామ్మోహనరాయ్


రసరాజు


వి.సింగారావు


వీఆర్ రాసాని


రామతీర్థ


జి.రామలింగేశ్వరరావు


కన్యాకుమారి

ఏకాగ్రత కోసం ధ్యానం

- అర్జున అవార్డు అందుకున్న వెన్నం జ్యోతిసురేఖ
- చదువులోనూ.. క్రీడల్లోనూ కాంతిరేఖ
- యువతకు ఆదర్శం ఆమె ప్రయాణం




మా నాన్న, అమ్మ, తాత ఆ రోజుల్లో చెడుగుడు బాగా ఆడేవారు. మా కుటుంబంలో ఎవ్వరూ జాతీయ స్థాయికి చేరుకోలేకపోయారు. నన్ను ఉన్నత స్థాయికి తీసుకురావడం కోసం చల్లపల్లి నుంచి విజయవాడకు మకాం మార్చారు నాన్నవాళ్లు.

బాగా ప్రోత్సహించారు..

ఆటలతో పాటు, చదువులోనూ ముందుండేలా చూశారు అమ్మనాన్నలు. ప్లస్‌టూ సీబీఎస్‌ఈ సిలబస్‌లో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. ఇంజినీరింగ్ డిస్టిన్‌క్షన్‌లో పూర్తి చేసి, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. మా కాలేజీకి అంతర్జాతీయ స్థాయిలో 16 పతకాలు సాధించాను.

ఫిట్‌నెస్ అవసరం..

ఆటల్లో రాణించాలంటే శారీరక దారుఢ్యం చాలా అవసరమని నాన్న బాగా శ్రద్ధ వహించేవారు. అందువల్లే చిన్నప్పటి నుంచి బలంగా, దృఢంగా ఉండేలా చూసుకున్నా. నాలుగు సంవత్సరాలు నిండే వయసులో కృష్ణా నదిలో ఐదు కిలోమీటర్ల దూరాన్ని ఈతకొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కాను. ఏడో తరగతికి వచ్చేవరకు ఈత పోటీల్లో పాల్గొన్నాను. కానీ ప్రపంచ స్థాయిలో పతకాలేమీ సాధించలేకపోయా. రాష్ట్ర స్థాయిలో సుమారు 200 మెడల్స్ వచ్చాయి. అంతర్జాతీయ స్థాయికి రావాలంటే ఆర్చరీలోకి ప్రవేశించడం మంచిదని నాన్నగారు చెప్పడంతో, ఆ వైపు అడుగులు వేశాను. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రతి రోజూ 30 మీటర్ల దూరానికి 200 బాణాలు గురి చూసి సాధన చేసేదాన్ని. ఎంత సాధన చేస్తే అంత బాగా అనుకున్న లక్ష్యం చేరుకోగలుగుతానని, ఆట మీద ప్రేమ పెంచుకోమని నాన్న పదేపదే చెప్పేవారు. ఇప్పటికీ అదే చెబుతూ ఉంటారు. ఆటలో ఏకాగ్రత కోసం ధ్యానం చేయడం అలవాటు చేశారు నాన్నగారు.


జ్యోతిసురేఖ సాధించిన పతకాలు



అర్జున అవార్డు నమూనా

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

మా అమ్మాయికి సింప్లిసిటీ అంటే ఇష్టం

బంగారు పతకం అందుకున్నప్పుడు, ఓడిపోయినప్పుడు ఒకేలా ఉంటుంది. గర్వం దరిచేరనివ్వదు. రికార్డుల కోసం కాకుండా ఆట కోసం ఆడమని, గెలుపు ఓటములు సహజమని చెప్తాను. ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటుంది. శరీరదారుఢ్యం కోసం చికెన్, రొయ్యలు ఎక్కువగా తీసుకుంటుంది. 18 సంవత్సరాలకే ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించినప్పుడు, 2014లో ప్రపంచ ఆర్చరీలో బంగారు పతకం సాధించినప్పుడు సంతోషపడ్డాం. 'చదువు, ఆటలు రెండు కలిపి 21 సంవత్సరాలకే సాధించింది' అని భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. సాధారణంగా జీవితంలో ఎదురు దెబ్బలు తగిలినప్పుడు చతికిలపడతారు. కానీ మా అమ్మాయి అవేమీ పట్టించుకోలేదు. లక్ష్యసాధన మీద గురి పెట్టింది. అనుకున్నది సాధించింది. ఓఎన్‌జీసీ స్కాలర్‌షిప్ తీసుకుంటోంది. 2016 'సాక్షి' ఎక్సలెన్సీ అవార్డు అందుకుంది.

– వెన్నెం సురేంద్ర, జ్యోతిసురేఖ తండ్రి

EDUCATION



■డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

■సెప్టెంబరు 3న జరిగే ఒకే సం॥/2 1/2 సం॥ల లో B.Sc, B.Com, B.Tech, MBA, D.Ed (16-18), ఇంటర్, Xలను పాస్ గ్యారంటితో పొందుటకు 28-8-17లోగా సంప్ర॥ 93464 46079 [G-597457]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597461]

SPOKEN ENGLISH

■ఇంగ్లీషు 50, రోజులు 50 గళ్లలో, మాట్లాడు, రేపటి నుండి 5రోజులు, ఫ్రీ క్లాసులకు హాజరుకండి, 50 Boxes of Spoken English 7/1, అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029 [G-292]

TRAINING

■BHMS Management Seat in Karnataka Top Homeopathy College in Dharwad 15L pkg. Last 2 Seats. Ph 9642197334. [HA-3008]

REALESTATE



■అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617318]

■CHపేట-నరసరావుపేటరోడ్డులో గోవిందపురం వద్ద గుడి, బడి ఇళ్ళ మధ్యన, తక్షణం ఇళ్ళు కట్టుకోగలిగిన ప్లాట్లు కలవు✆8885100666, 9391772345 [G-617320]

HOUSE FOR SALE

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

PLOT FOR SALE

■చిలకలూరిపేట - నరసరావుపేట మధ్యలో (కోమటినేనివారిపాలెం) స్టేట్‌హైవే ఆనుకొని తక్షణమే ఇళ్ళు కట్టుకొనుటకు అనువుగా 2)చిలకలూరిపేటకు 8KM మార్టూరుకి 3KM నేషనల్‌హైవేకు దగ్గరగా DTCP (గవర్నమెంట్) వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువధరకు అమ్మబడును. వాయిదాల సౌకర్యంకలదు ✆9866738609, 9949911691, 7382081040 [G-617336]

■ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా, వినుకొండ మునిసిపాలిటీలో గవర్నమెంట్ వారు నిర్ణయించినధరలకే. కేవలం చ.గ. రూ.999 మాత్రమే. త్వరపడండి. ✆7981213624 [G-617302]

SERVICES



BUSINESS OFFER

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు రూ. 2700/- సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. కొంటాం. నో చార్జెస్.శ్రీ మాధా కేండిల్స్. Cont : 75501 73997/75501 73998. [V- 680261]

క్రొవ్వొత్తుల తయారీ

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ ॥2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కోంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597473]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617332]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE

ఆయుర్వేదం

■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు : TVL వెంకటేశ్వర్లు లాడ్జ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1,15 తేదీల్లో మందులు. [V- 369]

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-591570]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

WANTED



■గుంటూరు కోరిటెపాడులోని మా ఇంట్లో పనిచేయుటకు పనిమనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం, గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. ✆9550203399 [G-617277]

■GNTలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సూ.వైజర్స్, హెల్పర్స్, రిసెప్షనిస్ట్, డేటాఎంట్రీ ఆపరేటర్స్,సె॥గార్డ్స్ కావలెను. అ: 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం, వసతి✆7075141737 [G-597449]

■నూతనరాజధాని అమరావతిలోCRDA L.P. No : 22/2017/GNT కలిగిన వెంచర్స్. విజయవాడలోమార్కెటింగ్‌చేయుటకు మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్‌కావలెను(ఏజెంట్స్)✆9030823434 [G-617276]

■Wanted Accountent with Tally Contact Number : 93906 78901 [G-609591]

■Wanted Sales Executives for well renowned Company Pioneer Auto World Gnt Pvt. Ltd. ✆8885546828. Email: hr@pioneermahindra.net [G-1050]

■Computer Operators కావలెను.with good Typing Speed and M.S. Office Knowledge Must. Address: Master Minds, 3I11 Brodipet, Guntur. Cell No : 89775 05153 [G-879]

■గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ పి.ఆర్.ఓ, ఆయాలు & అనుభవం కలిగిన ఇన్నోవా కార్ డ్రైవర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్రః 9160604648, 9848110359 [G-49]

■Civil Works Supervisors కావలెను. Building Construction నందు అనుభవం కలిగి ఉండవలెను. Address: Master Minds, 3/11, Brodipet, Guntur. Cell No. 9248733306 [G-876]

■Male Hostel Incharges మరియు Asst Hostel Incharges కావలెను. Salary 6000/- to 10,000/- plus Food and Accomidation కల్పించబడును. Age 23 Plus. Master Minds, 3/11, Brodipet, Guntur. Cell: 94949 15576 [G-881]

■ప్రముఖ కాలేజిలో పనిచేయుటకు Male Marketing Team Leaders. Qualification: Inter/ Degree. Two Wheeler Must. Salary + TA, DA ఇవ్వబడును. మరియు Campus Incharges కావలెను. వెంటనే సంప్రదించండి. Cell : 89781 80847 [G-882]

■Video Grapher కావలెను. Working Place Guntur. Address Master Minds 3/11, Brodipet, Guntur. Cell No: 89775 05153 [G-880]

■కార్పెంటర్‌లు, ప్లంబర్‌లు కావలెను. Timings 9 am to 7 pm work place Guntur. Good Salary. Address: Master Minds 3/11, Brodipet, Guntur. Cell No: 8008550165 [G-878]

■SSC/ ఇంటర్(పాస్/ఫెయిల్) ఐన 18 మంది (స్త్రీ/పు) మా సంస్థలో ఉద్యోగాలు కలవు. జీతంః 9000/-+బోనస్+ ఫ్రీ రూమ్. 29సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 91609 96161 [G-12277]

■ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు బ్యాంక్ఎండ్ అభ్యర్థులు కావలెను. జీతం : 8000/- ✆9246485998, 8099976998 [G-617267]

■హోమ్‌క్లీనింగ్ సర్వీస్ నందు పనిచేయుటకు 18-25సం.లోగల యువకులు కావలెను. జీతం: 6500/-OT కలదు. అ:10th ఆపై. లోకల్ వారికి ప్రాధాన్యత ✆8328164530,9492308562 [G-597460]

■Wanted Primary Lady Teacher (Local) & Administrative faculty. Viswa Janani School,6/1,Indira Nagar Colony Sangadi gunta,GNT✆9948187275 [G-617330]

■Urgently required experienced marketing executive for software development company.Good Salary + petrol + insentives ✆0863-2232277, 7989565851 [G-597463]

■అర్జంటుగా కావలెను.LTD కంపెనీలలో కం॥ ఆపరేటర్స్-10,సూ.వైజర్స్-15, రిసెప్షనిస్ట్-5, టెలికాలర్స్-25,మనీరికవరీ-10,అకౌంటెంట్స్ -5,ITIహెల్పర్స్-5.అ:7th-PG✆7993976590 [G-617328]

■Wanted femele computer operator, ANM, GNM, Nursing Staff & male compondars. Cont: Kothapet, Guntur✆9515184772, 8185935783 [G-617272]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను.8గం॥డ్యూటీ,12గం॥డ్యూటీ వసతి భోజనం +ఆకర్షణీయమైన జీతం. Cont: శ్రీచంద్ర సెక్యూరిటీ సర్వీస్, తెనాలి. 9618485329, 8978904279 [G-617273]

■గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు B.Sc, GNM నర్సులు, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. 8099658999, 9640511072 [G-617275]

■అన్నపూర్ణ మ్యారేజెస్ గుంటూరు హెడ్ ఆఫీసు & తెనాలి బ్రాంచి ఆఫీసు నందు టీమ్ లీడర్స్, బ్రాంచ్ ఇన్‌చార్జెస్‌గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. అర్హతః B.Tech/MBA, Ageః 25పైన. అరండల్‌పేట, 7వలైను, గుంటూరు. 96406 33359 [G-290]

■ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్(Male), లేడి కాషియర్, మార్కెటింగ్ యువకులు అర్జెంటుగా కావలెను. నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-617262]



■నాగార్జున యూనివర్శిటీ దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అ:10th జీతం:9500(12గం॥లకు) అదనంగా PF+ ESIకలదు. ✆9652542288, 9133151118 [G-617334]

■వెంటనే కావలెను. GTS కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో రిసెప్షనిస్ట్-10, కం॥ఆపరేటర్స్ -15, అకౌంటెంట్స్-10,ఇన్‌ఛార్జెస్-20,కలెక్షన్‌బాయ్స్-30, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-10.అః7th-PG.Ph:9652847439 [G-617333]

■గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. మరియు క్లీనర్స్, సూపర్‌వైజర్స్ కావలెను.✆8686308734, 8074546302 [G-597469]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ గుంటూరు జిల్లా దాచేపల్లి ఏరియాలో ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో గార్డ్‌లుగా పనిచేయుటకు డ్రైవర్లు, కం॥ఆ॥ కావలెను. వ॥ 25-40లోపు. ✆ 83746 14105 [B-599196]

■ వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ Wanted MBA Freshers (Males & Females) for marketing in a Reputed Educational organisation. ✆ 90308 93121 [B-599088]

■Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Good Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. Fur Further Details Please Contact : 92464 21550, 98490 91550. [NA-7267]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94943 78611 [B-0066]

■అదృష్టం చెప్పిరాదు - దురదృష్టం చెప్పిపోదు. కాని మీ కోసం తెచ్చింది. జాబ్స్ మా కంపెనీ BBMC మీ ఏరియాల్లో ఉంటూ పనిచేసుకోవచ్చు. 10 పోస్టులు మాత్రమే కలవు. Qly: 10th. 8142009970. www.homejob999.com [R-230]

■ HYDలో ఇంట్లో ఉంటూ ఇంటి పనికి/వంట పనికి & వృద్దులను/పిల్లలను చూసుకోవడానికి స్త్రీ /పురుషులు కావలెను వ॥ 20-40 సం॥ రూం +అకామిడేషన్. 9063230058/9063230059 [H-691567]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 97018 34262 ✤ పిడుగురాళ్ల - 9010001840 ✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704 ✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9505507638 ✤ మంగళగిరి - 99122 20356

- సమస్యలను పరిష్కరించడం లేదు
- ఉపయోగం లేని సదస్సులు ఎందుకు
- ప్రపంచ బ్యాంకర్ల బృందం ఎదుట సీఆర్‌డీఏ అధికారులను నిలదీసిన తుళ్లూరు రైతులు

రాజధాని రైతులంటే అంత చులకనా?


డిప్యూటీ కలెక్టర్లకు సమస్యలను తెలియజేస్తున్న రైతులు

అనంతవరం (తుళ్లూరు రూరల్‌):

రాజధాని కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం తమ విలువైన భూములను త్యాగం చేసిన అమరావతి ప్రతిపాదిత 29 గ్రామాల రైతులకు ప్రాధాన్యం, గౌరవం లేకుండా పోయిందని తుళ్లూరు మండల రైతులు అన్నారు. మంగళ వారం తుళ్లూరు, అనంతవరం గ్రామా ల్లో సీఆర్‌డీఏ అధికారులు, ప్రపంచ బ్యాంకర్ల బృం దంతో కలిసి రైతులతో ముఖాముఖి సదస్సు నిర్వహించారు. తుళ్లూరు మం డల కేంద్రంలోని రాజధాని ప్రాంతీయ అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాంతీయ కార్యా లయ ఆవరణలో భూవ్యవహారాల సంచాలకులు బీఎల్‌ చెన్నకేశవులు అధ్య క్షతన ఈ సదస్సును నిర్వహిం చారు. తొలుత అమరావతి ప్రాంతంలో ప్రభు త్వం, సీఆర్‌డీఏ చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి సీఆర్‌డీఏ అధికారి శాస్త్రి రైతులకు వివరించారు. అనంతరం రైతు లు మాట్లాడుతూ మా భూములు కోసం రోజుల తరబడి మా ఇళ్ల చుట్టూ తిరిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు నేడు ఒక్కరు కూడా తిరిగి చూడడం లేదని అన్నారు.

పేదలు బతకడం ఎలా?

నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.2500 పరిహార భృతి ఇస్తామం టున్న ప్రభుత్వం, అధికారులకు ఆ కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు, వారి వ్యథ లు కనిపించడం లేదా అని వ్యవసాయ కూలీలు నిలదీశారు. పిల్లలకు ఉచిత విద్య అన్నారు, ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వం ఖర్చుతో చదివిస్తామని హామీ ఇచ్చారు.. ఇంత వరకు దాని ఊసేలేదని ప్రశ్నించారు. గతంలో రోజు కు ఇద్దరు కూలీలు ఆరువందల రూపా యల చొప్పున నెలకు రూ.18,000 వర కు సంపాదించుకునే వారిమని, అలాం టిది నేడు రూ.2,500 ఎలా సరిపో తుందని నిలదీశారు. కూలీలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పని అధికారు లు ఈ సమస్యల్ని ఈ సదస్సులో ప్రస్తా వించకూడదు, తరువాత సంప్రదిం చండి అంటూ కూలీల వద్ద నుంచి మైకును తీసుకోవడం గమనార్హం.

నిర్లక్ష్య సమాధానం

లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం లంక రైతులు వారి గోడు వెళ్లబోసుకు నేందుకురాగా అధికారులు మాట్లా డేందుకు మైకు ఇవ్వక పోగా, మీ సమ స్యలను ఇప్పుడు కాదు చెప్పుకునేది తరువాత చూద్దాం అని నిర్లక్ష్య సమా ధానం చెప్పడంతో ఒక్కసారిగా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెంతకాలం పక్కన నిల్చోవాలంటూ నిలదీయడం తో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. దీంతో సీఆర్‌డీఏ అధికారులు మేము చెప్తాం అని పోలీసులను వెనుకకు పంపి లంక రైతుల మాటలను పట్టించుకోకుండా సభను కొనసాగించారు. అనంతవరం లో సాయంత్రం జరిగిన సదస్సులోనూ రైతులు రోడ్ల నిర్మాణం వలన ఇళ్లను కోల్పోతున్న నిర్వాశితులు, భూములు విస్తీర్ణం తగ్గిందంటూ స్థానికుల నుంచి ప్రశ్నల రావడంతో అధికారులు సమా ధానం చెప్పకుండా వెళ్లిపోయారు.

సత్వరమే పరిష్కరించాలి



అమరావతి ప్రాంతం నిర్మాణం కోసం మా భూములను త్యాగం చేశాం. రైతుల సమస్యలను సత్వరమే పరిష్క రించాలి. రాష్ట్రం కోసం ఈ ప్రాంతం రైతులు ఇంత పెద్ద త్యాగం చేస్తే వారి పట్ల చులకన భావం ప్రదర్శించడం సమంజసం కాదు. రోడ్ల నిర్మా ణాలను త్వరిత గతిన పూర్తి చేయడా నికి అడ్డంకులు కూడా తొలగాలంటే రైతుల సమస్యలు అన్ని తీరిస్తేనే సాధ్యమవుతుంది.

– పువ్వాడ శేషుబాబు, తుళ్లూరు రైతు

నర్సింగ్‌ విద్యార్థుల ఆందోళన


ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నరసరావుపేట ఈస్ట్‌ : సమస్యల పరిష్కారాన్ని కోరిన విద్యార్థులపై దాడికి దిగిన కృష్ణవేణి నర్సింగ్‌ కళాశాల డైరెక్టర్‌పై చర్యలు తీసు కోవాలని కోరుతూ కృష్ణవేణి నర్సింగ్‌ కళాశాల విద్యార్థులు మంగళ వారం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కళాశాల లో పలు సమస్యలు తిష్ట వేశాయని విద్యార్థులు వివరించారు. దాదాపు 200మంది విద్యార్థులు మేనేజ్‌మెంట్‌ నిర్లక్ష్య ధోరణితో మోసపోతున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కళాశాల డైరెక్టర్‌ దాడికి పాల్పడ్డారని తెలిపారు. కళాశాల డైరెక్టర్‌తో పాటు విద్యార్థులను బెదిరిస్తున్న తాత్కాలిక ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కె.మహేష్‌ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

యాంటిబయాటిక్స్‌ వినియోగంపై చర్చ

– జీజీహెచ్‌లో నెదర్లాండ్‌ టీమ్‌ పరిశీలన


నెదర్లాండ్‌ టీమ్‌తో జీజీహెచ్‌ వైద్యులు, అధికారులు

గుంటూరు మెడికల్‌: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి, గుంటూరు వైద్య కళాశాలలో మంగళవారం సాయంత్రం నెదర్లాండ్స్‌కు చెందిన వైద్యబృందం, ఢిల్లీకి చెందిన కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పలు వార్డులను, ల్యాబ్‌లను పరిశీలించారు. ఇండో– నెదర్లాండ్స్‌ కొల బ్రేషన్‌ ప్రాజెక్ట్‌ 'ఒన్‌హెల్త్‌ ప్రాజెక్ట్‌'లో భాగంగా యాంటి మైక్రో బియాల్‌ రిసిస్టెంట్‌ (ఏఎంఆర్‌)ను పరిశీలించేందుకు ఈ బృందం ఆస్పత్రిని సందర్శించింది. తొలుత బృందం గుంటూరు వైద్య కళాశాల మైక్రోబయాలజీ విభాగాన్ని పరిశీలించి విభాగంలో చేస్తున్న పరీక్షల గురించి సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తదు పరి జీజీహెచ్‌లో సూపరింటెండెంట్‌ చాంబర్‌లో ఇన్‌ఫెక్షన్‌ కమిటీ కంట్రోల్‌ నిర్వాహకులు డాక్టర్‌ ప్రశాంతి, ఇతర వైద్యులతో పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుతం యాంటిబయాటిక్స్‌ వినియోగం చాలా ఎక్కువగా ఉండి బ్యాక్టీరియా మందులకు లొంగడం లేదని, ఇదే పరిస్థితి కొనసాగితే వదేళ్లలో యాంటిబయాటిక్స్‌ పనిచేయటం మానివేస్తాయని, దీనిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నెదర్లాండ్‌ దేశంతో ఒప్పందం చేసుకున్నట్లు కేంద్ర కమిటీ సభ్యులు తెలిపారు. న్యూఢిల్లీ నేషనల్‌ సెంటర్‌ ఫర్‌ డిసీజ్‌ కంట్రోల్‌కు(ఎన్‌సీడీసీ) చెందిన జాయింట్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ లతాకపూర్‌ ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్‌ డాక్టర్‌ అంకూర్‌ జార్జ్‌, డాక్టర్‌ వెంకట్‌, నెదర్లాండ్స్‌కు చెందిన జూలిట్టె ఆస్టిడ్‌సెవరన్‌, రావ్‌లీన్‌పాల్‌, రోసా మేరియాపేర్సాల, జోహన్నీస్‌ బర్త్‌లోమెస్‌, పిటా ప్రుజిత్‌ తదితరులు ఆస్పత్రికి వచ్చి పరిశీలన చేసిన బృందంలో ఉన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్‌ డాక్టర్‌ గుంటుపల్లి సుబ్బారావు, వైస్‌ ప్రిన్సిపల్‌ డాక్టర్‌ మెండా ఫర్హీకుమార్‌, ఆస్పత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ రాజునాయుడు, డిప్యూటీ సూపరింటెండెం ట్‌లు డాక్టర్‌ గంటా వరప్రసాద్‌, డాక్టర్‌ పెనుగొండ యశోధర, ఆర్‌ ఎంఒలు డాక్టర్‌ యనమల రమేష్‌, డాక్టర్‌ ఆదినారాయణ ఇతర వైద్యు లు సమాచారం అందజేశారు.

టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ

వట్టిచెరుకూరు: టీడీపీ నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణ పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కారంపూడిపాడు గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, కాపు, బీసీల రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసు కునే విషయంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తోటకూర బసవ రావుకు, గ్రామసర్పంచి నాగిశెట్టి కోటేశ్వ రమ్మ కుమారుడు నాగిశెట్టి నాగరాజు మధ్య చర్చలు జరిగాయి. లబ్ధిదారుల ఎంపిక విషయం గొడవగా మారి ఇద్దరూ వర్గాలుగా ఒకరినొకరు తీవ్రస్థా యిలో దూషించుకున్నారు. బసవరావు వర్గీయులకు ఎక్కువ రుణాలు మంజూరు చేయాలని ముట్లూరు గ్రామ మాజీ సర్పంచి వీరిశెట్టి జగన్‌మోహన్‌ రావు అధికారులపై ఒత్తిడి తెచ్చారు. దీనికి సర్పంచి తనయుడు నాగరాజు ససేమిరా అనడంతో తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. తమ వర్గానికి చెందిన బసవరావు వర్గీయులకు రుణాలు మంజూరు కాకుండా అడ్డు కుంటున్న కారంపూడిపాడు గ్రామ సర్పంచి తనయుడు నాగరాజుపై టీడీపీ నాయకులు దాడి చేశారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు స్టేషన్‌లో మంగ ళవారం ఫిర్యాదులు చేసుకున్నారు.

ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటాం



సమావేశంలో ప్రసంగిస్తున్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు

అగ్రిగోల్డ్‌ బాధితుల సంఘం అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు

మంగళగిరి: అగ్రిగోల్డ్‌ ఖాతాదారులకు, ఏజెంట్లుకు ప్రభు త్వం సెప్టెంబర్‌ 17వతేదీ నాటికి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకుంటే ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటామని అగ్రిగోల్డ్‌ కస్టమర్స్‌ ఎండ్‌ ఏజెంట్స్‌ వెల్ఫేర్‌ అసోషియేషన్‌ అధ్యక్షులు సీపీఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ నెల 17వ తేదీ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైన అగ్రిగోల్డ్‌ బాధితుల చైతన్య బస్సు యాత్ర మంగళవారం పట్టణానికి చేరుకుంది. పట్టణంలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన సభలో ముప్పాళ్ళ మాట్లాడుతూ రాష్ట్రంలో 19.50 లక్షల కుటుంబాలను అగ్రిగోల్డ్‌ సంస్థ వీధుల పాల్జే సిందన్నారు. ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అధ్యక్ష, కార్యదర్శులు బి.విశ్వనాథరెడ్డి, వి.తిరుపతిరావు, సంఘం నేతలు ఈవీ నాయుడు, బీవీ చంద్రశేఖర్‌, జయసింహ, అగస్టీన్‌, సీపీఐ నాయకులు జంగాల అజేయ్‌కుమార్‌, రావుల శివారెడ్డి, కంచర్ల కాశయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

పొన్నూరు :అగ్రిగోల్డ్‌ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే అగ్రిగోల్డ్‌ యాజమాన్యం ఆస్తులను వేలం వేసి బాధితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పోరాటం ఉద్ధృతం చేస్తామని అగ్రిగోల్డ్‌ ఏజంట్స్‌ అండ్‌ కస్టమర్స్‌ అసోసియేషన్‌ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు హెచ్చ రించారు. అగ్రి గోల్డ్‌ బాధితుల బస్సు చైతన్య యాత్ర పట్టణానికి వచ్చిన సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లా డారు. అసోసియేషన్‌ రాష్ట్ర కార్యదర్శి వి.తిరుపతిరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు జంగాల అజయ్‌ కుమార్‌ ప్రసం గించారు. సభకు అసోసియేషన్‌ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె మౌలాలి అధ్యక్షత వహించారు.

నేడు డయల్‌ యువర్‌ ఆర్‌ఎం

పాత గుంటూరు : గుంటూరు బస్టాండ్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో డయల్‌ యువర్‌ ఆర్‌ఎం కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్టు ప్రాంతీయ అధికారి జ్ఞానంగారి శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రయాణికులు తమ సమస్యలను 0863–2221565 నంబరుకు ఫోన్‌ చేసి తెలియ పర్చాలని కోరారు.

పదోన్నతులు పారదర్శకంగా జరగాలి

గుంటూరు ఎడ్యుకేషన్‌ : రాష్ట్రంలో డీఈఓల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పీడీ ఎఫ్‌ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావు, వై. శ్రీనివాసులురెడ్డి, రాము సూర్యారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు జిల్లాల్లో మినహా మిగిలిన జిల్లాల్లో డీఈఓల పోస్టు లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా ఖాళీల భర్తీ విషయంలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యా శాఖ డీఈఓ పోస్టుల భర్తీ, బదిలీల విషయంలో అపఖ్యాతి మూటగట్టుకుంటుందన్నారు. ఏ జిల్లాలో అయితే ప్రైవేటు, కార్పొరేట్‌ విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నాయో ఆయా జిల్లాలకు డీఈఓలుగా వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరగడం, శక్తి లేనివారు మారుమూల జిల్లాలకు పరిమితం కావడం వల్ల డీఈఓల పర్యవేక్షణ, ప్రభుత్వ పాఠ శాలలపై వారి శ్రద్ధ ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | బుధవారం |
ఆగస్టు | 30 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో **1966**లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. **1946**లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. **"Constitution Government in India"** గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న **22** భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ **360** ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. **"A Foreign Policy of India"** పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల **(SLP)** గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు **50%** రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy

Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK
POs, Clerks
Special
Also useful for
Groups
& Other Exams

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నేడు నగరానికి అర్జున అవార్డు గ్రహీత జ్యోతిసురేఖ రాక

వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) : కె.ఎల్.యూనివర్సిటీ విద్యార్థిని, అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతిసురేఖ బుధవారం నగరానికి చేరుకోనుందని కె.ఎల్.యూనివర్సిటీ క్రీడావిభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటుందని, అక్కడ నుంచి భారీ ప్రదర్శనలో కె.ఎల్.యూనివర్సిటీకి వస్తారని పేర్కొన్నారు. కె.ఎల్.యూనివర్సిటీ తరపున యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, క్రీడావిభాగం అధికారులు, విద్యార్థులు జ్యోతిసురేఖకు స్వాగతం పలికేందుకు వెళ్తున్నట్లు హరికిషోర్ తెలిపారు.

కిసాన్ మూవ్‌మెంట్ ఆఫ్ ఆచార్య ఎన్‌జీ రంగా పుస్తకావిష్కరణ



ఏఎన్‌యూ : యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎడ్యుకేషన్ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం.వసంత రావు రచించిన 'కిసాన్ మూవ్‌మెంట్ ఆఫ్ ఆచార్య ఎన్‌జీ రంగా' పుస్తకాన్ని మంగళవారం వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన ఆచార్య ఎన్‌జీ రంగాపై పుస్తకాన్ని రచించటం మంచి పరిణామమన్నారు. సమాజాభివృద్ధికి దోహదం చేసే పుస్తకాల రచనకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. పుస్తక రచయిత డాక్టర్ ఎం.వసంతరావు మాట్లాడుతూ కిసాన్ ఉద్యమానికి ఆచార్య ఎన్‌జీ రంగా పునాదులు వేశారన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు పెట్టి వారిని నిపుణులుగా తీర్చిదిద్దిన మహనీయుడు ఎన్‌జీ రంగా అని కొనియాడారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అబ్దుల్ నూర్‌బాషా, తెలుగు విభాగ అధ్యాపకులు ఆచార్య పి. వరప్రసాదమూర్తి, సోషియాలజీ, సోషల్‌వర్క్ విభాగ అధ్యాపకులు డాక్టర్ వై.అశోక్ కుమార్, ఎంహెచ్ఆర్ఎం అతిథి అధ్యాపకులు డాక్టర్ మధుబాబు పాల్గొన్నారు.

సాంకేతికతతో గ్రామాల సమగ్రాభివృద్ధి

- కేఎల్‌యూలో ప్రారంభమైన ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం
- సదస్సుకు హాజరైన విదేశీ ప్రతినిధులు



వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్) : సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామాల సమగ్రాభివృద్ధికి వినియోగించాలని బర్కిలీలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆచార్యులు, ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం ప్రోగ్రాం డైరెక్టర్ సోలమన్ డార్విన్ పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను శక్తివంతం చేసే లక్ష్యంతో కె.ఎల్.యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం, వ్యవసాయం, యాజమాన్యం, రవాణా, విద్య, నైపుణ్యాభివృద్ధి, రక్షణ, శక్తి వంటి అంశాలలో సమస్యలను గుర్తించామని తెలిపారు. ఆయా అంశాలలో గ్రామీణ ప్రజానీకానికి సంపూర్ణ అవగాహన కల్పించేలా తేలిక పాటి పరిజ్ఞానాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రంలో వెనుకబడిన 100 గ్రామాలను ఎంపిక చేసి అందరి సహాయ సహకారాలు, సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యాలు, ఇందులో భాగస్వాములైన విద్యాసంస్థలు, కార్పొరేట్ కంపెనీల వివరాలను పవర్‌పాయింట్ ప్రదర్శన ద్వారా డార్విన్ విశదీకరించారు. కేఎల్‌యూ ఉపకులపతి డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించినప్పుడు మాత్రమే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రపంచం వేగంగా ముందుకు వెళ్తున్నా ఇంకా అనేక ప్రాంతాలు వెనుకబడి ఉండడం బాధాకరమన్నారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఆచార్యులు టెర్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా 31న చంద్రబాబు రాక

సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా జరుగనున్న సదస్సులో భాగంగా 31న నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సదస్సు కమిటీ చైర్మన్ డాక్టర్ కిషోర్‌బాబు తెలిపారు.

బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ ఇంటర్వ్యూల్లో అనర్హులకే అధికారులు పెద్దపీట వేశారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కారని పలువురు అర్హులు విమర్శలు గుప్పిస్తున్నారు. మొదటి జాబితాల్లో అనర్హులుగా ప్రకటించి, తొలగించిన అభ్యర్థుల పేర్లను తిరిగి జాబితాలో చేర్చి బంధుప్రీతిని చాటుకోవడమే కాకుండా, ఇంటర్వ్యూలకు పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగాల ఎంపికకు నిర్వహించిన ఇంటర్వ్యూల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులతో సందడి



బ్యాక్‌లాగ్‌లో అనర్హులకే ఆహ్వానం!?

- 'సాక్షి' చెప్పిందే నిజమైంది..
- అర్హుల జాబితాలో అనర్హుల పేర్లు.. వారికే ఇంటర్వ్యూలని ఆరోపణలు
- అక్రమాలకు కలెక్టరేట్ అధికారులు తెరతీశారని విమర్శలు
- ఆందోళనలో నిరుద్యోగులు

సాక్షి, మచిలీపట్నం : జిల్లాలోని పలు శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్–4 బ్యాక్‌లాగ్ పోస్టుల(ఎస్సీ, ఎస్టీలకు) భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 6 కేటగిరీలుండగా.. (అంటే సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్ తదితర) వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం వాటిని పరిశీలించిన అధికారులు నిబంధనల మేరకు సర్టిఫికెట్లు, ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా సమర్పించలేదన్న కారణంతో కొందరిని తొలగించారు. ఒక్కో క్యాటగిరీలో (అంటే ఒక్కో ఉద్యోగానికి ఉదాహరణకు జూనియర్ అసిస్టెంట్) 60 మందిని అర్హులుగా ఎంపిక చేసి 360 మందికి సంబంధిన జాబితా ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. ఇదంతా గతంలో జిల్లా కలెక్టర్‌గా బాబు.ఏ ఉన్న సమయంలో జరిగింది.

ఇక్కడే మొదలైన అసలు కథ..

కలెక్టర్ బాబు.ఏ బదిలీ కావడంతో ఇదే అదనుగా భావించిన వివిధ శాఖల్లోని అధికారులు కలెక్టరేట్‌లోని ఓ అధికారి సాయంతో జాబితాలో తమ పిల్లల పేర్లు నమోదు చేసి మరొక జాబితా రూపొందించారు. మొదటి జాబితాలో అనర్హులుగా ప్రకటించిన వారి పేర్లను ద్వితీయ జాబితాలో చేర్చారు.

సాక్షి కథనాలతో వెలుగులోకి..

ఈ వ్యవహారంపై 'సాక్షి'లో 'అనర్హులకే బ్యాక్‌లాగ్' శీర్షికన కథనాలు ప్రచురితం కావడంతో తేరుకున్న అధికారులు తమ బండారం బయట పడుతుందని ఓ అధికారి సెలవుపై వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. కథనాలకు స్పందించిన జేసీ గంధం చంద్రుడు సంబంధిత అధికారులను విజయవాడకు పిలిపించి తీవ్ర స్థాయిలో మందలించారు. 10 రోజుల్లో జాబితాలో దొర్లిన తప్పులను సవరించి అర్హులతో కూడిన మరో జాబితా రూపొందించి న్యాయం చేస్తామన్నారు. పది రోజుల పరిశీలన కాస్తా.. నెల రోజులు గడిచింది. విచారణలో అంతులేని జాప్యం చోటు చేసుకోవడంతో అసహనానికి గురైన అభ్యర్థులు మీకోసం తదితర మార్గాల ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ లక్ష్మీకాంతం మూడు రోజుల్లో అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పంతం నెగ్గించుకున్న అక్రమార్కులు

బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ఎంపికలో అక్రమార్కులు పంతం నెగ్గించుకున్నట్లు తెలిసింది. మంగళవారం విజయవాడ కలెక్టరేట్‌లో అక్రమ మార్గం ద్వారా ఇంటర్వ్యూలకు హాజరైన వారు ఉద్యోగాలకు ఎంపికయ్యారని సమాచారం. నాటకీయ పరిణామాల్లో భాగంగా రాత్రి 7 గంటల సమయంలో ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా ప్రకటించారు. రెండో జాబితాలో పేర్లు లేని వారిని సైతం ఇటీవల కొత్తగా జాబితాలో చోటు కల్పించి ఉద్యోగాలకు ఎంపిక చేయడంపై అర్హులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఎస్టీ జనరల్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రద్దు చేశామని అధికారులు అంటున్నారు. మిగిలిన ఉద్యోగాలు భర్తీ చేసి ఈ ఉద్యోగం రద్దు చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ద్వితీయ జాబితాలోనూ అక్రమాలే!

విచారణ పేరుతో కాలయాన చేసిన అధికారులు జాబితాను మరోమారు తారుమారు చేసినట్లు సమాచారం. కలెక్టర్ బాబు.ఏ బదిలీ అనంతరం రూపొందించిన జాబితాలో ఉన్న అనర్హుల పేర్లను ఏ మాత్రం తొలగించలేదు. పైగా వారినే మంగళవారం విజయవాడలోని సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు. నెల రోజుల పాటు కసరత్తు చేసిన జేసీకి ఒక అనర్హుడి పేరు కూడా కంట పడలేదా? ఒక వేళ పడినా ఎందుకు తొలగించలేదన్నది ప్రశ్నార్థకంగా మారింది.

- నెల రోజుల పాటు విచారణ నిర్వహించిన జేసీ అదే జాబితాలోని అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం గమనార్హం.
- ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను గోప్యంగా ఉంచారు. పలుమార్లు అభ్యర్థులు ఫోన్లు చేసి విచారించినా 'మీ పేరు ఉంటే మీకు ఫోన్ వస్తుందని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.
- సాధారణంగా ఇంటర్వ్యూలున్నాయని పత్రికా ప్రకటన ఇస్తారు. కానీ ఈ సారి ఇవ్వలేదు. కనీసం కలెక్టరేట్‌లోని నోటీసు బోర్డులో కూడా పెట్టలేదు.

అనుమానాలను బలపరుస్తున్న అంశాలు..

- మంగళవారం విజయవాడలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు రెండో సారి రూపొందించిన జాబితాలో పేర్లు లేని కొత్త అభ్యర్థులను పిలిచారు.
- ఎవరికీ అనుమానం కలగకుండా గ్రూప్–4కు రెండు నెలల తర్వాత విడుదలైన క్లాస్–డి(స్వీపర్, వాచ్‌మెన్) ఉద్యోగాల ఎంపికకు సైతం ఇదే రోజు ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు.
- తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు సృష్టించిన వారికి సైతం జాబితాలో చోటు కల్పించినట్లు సమాచారం.
- మిగిలిన ఉద్యోగాలకు మెరిట్‌ను ప్రాతిపదికగా తీసుకుని, ఫార్మసిస్ట్ పోస్టుకు మాత్రం యావరేజ్ కింద భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇదే విషయాన్ని ఓ అభ్యర్థి ప్రశ్నించడంతో 'ఎక్కువ మాట్లాడితే ఉద్యోగం కూడా రాదని.. ఇక్కడి నుంచి వెళ్లిపో అంటూ' పంపించేశారు.
- ఒక్కో ఉద్యోగానికి లక్షల్లో చేతులు మారినట్లు సమాచారం.

మిశ్రమ చేపల పెంపకమే లాభసాటి

- ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ
- మత్స్యకారులకు ముగిసిన శిక్షణ తరగతులు



ప్రసంగిస్తున్న ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ

భవానీ ఐలాండ్ (తాడేపల్లి రూరల్) : బొచ్చె, రాగండి, మోసు చేపలను ఒకే చెరువులో పెంచడం వలన మిశ్రమసాగు జరిగి రైతులకు లాభాలు సమకూరతాయని ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ సూచించారు. మూడు రోజులుగా మత్స్యకారులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు భవానీ ఐలాండ్‌లో మంగళవారం ముగిశాయి. బాలకృష్ణ కేజ్‌కల్చర్, పెన్‌కల్చర్‌పై మాట్లాడుతూ నాలుగు రోజుల చేప పిల్లలను పెంపకానికి తెచ్చినప్పుడు అవి 6 మి.మీ సైజు ఉంటాయని, 9 నెలలకు ఒక కేజీ సైజుకు ఈ పెరుగుతాయని చెప్పారు. చిన్న చేపపిల్లలను పెంచేటప్పుడు వాటికి ఆహారంగా తవుడు, చెక్క, వేరుశనగ వినియోగిస్తారని, చేపల పరిమాణం పెరిగిన తర్వాత నీటిలో వృక్షప్లవకాలు తిని జీవిస్తాయని తెలిపారు. మత్స్యకారులకు చేపల పెంపుదల, క్లీనింగ్‌పై శిక్షణ ఇచ్చారు. గుంటూరు జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం, పోలకంపాడు ఫిషర్‌మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నడకుదిటి శివయ్య, సైకం వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలను మత్స్యకారులు ఉపయోగించుకోవాలని కోరారు. డిప్యూటీ డైరెక్టర్ మోహనరావు, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నరసింహారావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు గాలిదేవుడు పాల్గొన్నారు.

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



గుంటూరు | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

భూ సేకరణపై జరిగిన సమావేశాన్ని బహిష్కరించి వెనుతిరిగిన రైతులు



భూ సేకరణ పేరుతో భయపెడతారా..

నిడమర్రు (మంగళగిరి) :

ప్రభుత్వం భూ సేకరణ పేరుతో తమను భయపెట్టడం సమంజసం కాదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నిడమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సీఆర్‌డీఏ అధికారులు ఈపీటీఆర్‌ఐ (ఎన్విరాన్‌మెంట్ ప్రొటక్షన్ ట్రెనింగ్ రీసెర్చ్ ఇన్‌స్ట్యూట్) ఆధ్వ ర్యంలో భూ సేకరణపై అభ్యంతరాల కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు.

రాజధాని నిర్మాణానికి తాము అడ్డుపడడం లేదని, ఇప్పటికే తీసుకున్న వేలాది ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయని ప్రభుత్వం భూ సేకరణ పేరుతో మమ్మల్ని భయ భ్రాంతులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. చట్టాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్నారు. అసలు భూముల ధరలు కోట్లలో ఉందని.. సాక్షాత్తూ రైతుల నుంచి తీసుకున్న భూములను సర్కారు నాలుగు కోట్లకు విక్రయిస్తూ మాకు పరిహారంగా రూ.12 లక్షలు విలువగా ఎలా నిర్ధేశించారని ధ్వజమెత్తారు. భూ సమీకరణకు ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడే తమ గ్రామం మొత్తం భూములలో బహుళ పంటలు పండడంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నామని గుర్తు చేశారు.

- చట్టాలను ఉల్లంఘించి రైతులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపాటు
- ఎట్టి పరిస్థితుల్లోనూ భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- నిడమర్రు భూ సేకరణ సదస్సును బహిష్కరించిన రైతులు

అలాంటి సారవంతమైన భూములను తాము వదులుకోలేమని స్పష్టం చేయడంతో పాటు పంచాయతీ తీర్మానాలు మూడు సార్లు, గ్రామ సభ తీర్మానం ఒక సారి చేసి మండలంలో సైతం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. ఆ తీర్మానాలకు విలువ ఇవ్వకుండా అధికారులు మాత్రం సమావేశాలు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. లేదా స్థానిక ప్రజా ప్రతినిధుల తీర్మానాలు చెల్లవని ప్రభుత్వం ఏమైనా జీవో జారీ చేసిందా అని నిలదీశారు.

గ్రామంలో భూ సేకరణను 84 శాతం మంది రైతులు వ్యతిరేకించారని చెబుతూ మరలా సేకరణ అంటూ సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికే తామంతా కోర్టును ఆశ్రయించి దాని ద్వారా న్యాయం పొంది వ్యవసాయం చేసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ కుట్రలకు భయపడే ప్రసక్తే లేదని, సెంటు భూమిని కూడా వదులుకోబోమని రైతులు తేల్చి చెప్పారు. సమావేశంలో పాల్గొన్న రైతుల అభిప్రాయాలు వారి మాటల్లోనే....

ఎలాగైనా అడ్డుకుంటాం..



ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘించి భూ సేకరణ చేయడానికి ప్రయత్నించడాన్ని ఎలాగైనా అడ్డుకుంటాం. గ్రామంలో సర్వే నిర్వహించకుండానే సర్వే చేసినట్లు చెప్పడం సరికాదు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న భూములను వదులుకోవడానికి సిద్ధంగా లేం. 84 శాతం గ్రామ ప్రజలు సేకరణను వ్యతిరేకించినా మరలా సమావేశాలు నిర్వహించడం ఏంటి. – మండెపూడి మణెమ్మ, సర్పంచ్, నిడమర్రు

బెదిరించినా, బుజ్జగించినా..



భూ సమీకరణ సమయంలో మంత్రులు, అధికారులు ఎన్ని బెదిరింపులు చేసినా, బుజ్జగించినా గ్రామంలో భూములను ఇవ్వకుండా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఎమ్మెల్యే ఆర్కే అండతో కోర్టును ఆశ్రయించి భూములను కాపాడుకున్నాం. భూములు ఇచ్చిన రైతులకు సర్కారు ఇచ్చిన హామీలే నెరవేర్చలేదు. మేమెందుకు భూములు ఇస్తాం. – కొదమగొండ్ల నాగరత్నం, ఎంపీటీసీ, నిడమర్రు

సర్వే నివేదికలు ఏవీ..



చట్టాలను, తీర్మానాలను ఉల్లంఘిస్తూ రైతుల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుని తీరుతాం. కాల పరిమితి ముగిసిన నివేదికలను ఎలా పరిగణనలోకి తీసుకుంటారు. సర్వే చేసిన నివేదికను రైతులకు ఇంటింటికి తిరిగి పంచకుండా ఇప్పటికిప్పుడు సమావేశంలో అందజేస్తే వారు ఎలా చదువుతారు. ఎలా అభిప్రాయాలు వెల్లడిస్తారు. – జంగా నాగిరెడ్డి, రైతు

కోటిన్నర ధర పలుకుతోంది..



గ్రామంలో ఎకరా భూమి బహిరంగ మార్కెట్‌లో కోటిన్నరకు పైగా ధర పలుకుతుంటే రూ.12 లక్షలు అని ఎలా నిర్ణయిస్తారు. గ్రామంలో రూ.12 లక్షలకు సెంటు భూమి కూడా దొరకదు. అలాంటి వంద సెంట్లను రూ.12 లక్షలు విలువ కట్టడమేంటి. రైతుల నుంచి తీసుకున్న భూమిని ప్రభుత్వం కోట్లాది రూపాయలకు ప్రవేటు సంస్థలకు కట్టబెడుతోంది. రైతులకు మాత్రం ముష్టి వేస్తారా. – ఉయ్యూరు శివారెడ్డి, రైతు

దసరా భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దు..

విజయవాడ మేయర్ శ్రీధర్ సూచన

విజయవాడ సెంట్రల్ : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేయాలని మేయర్ కోనేరు శ్రీధర్ సూచించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం ఆయన నిర్మాణ పనుల్ని పరిశీలించారు. బొడ్డు బొమ్మ సెంటర్లో కల్వర్టును సాధ్యమైనంత త్వరలో నిర్మించి మట్టి దిబ్బల్ని సరి చేయాలన్నారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హెడ్ వాటర్ వర్క్స్ పరిసర ప్రాంతాల్లో నిర్మించిన డ్రెయిన్లను పరిశీలించారు. ఎక్కడా మురుగునీరు మేట వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్‌ఈ పి.ఆదిశేషు, ఈఈ కె.కోటేశ్వరరావు, 25, 33 డివిజన్ల కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, వి.హరినాథస్వామి, సోమా కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ మాస్టర్ హోదా పొందిన ధూళిపాళ్ల బాలచంద్ర



విజయవాడ స్పోర్ట్స్ : చెస్‌లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను ధూళిపాళ్ల బాలచంద్ర ప్రసాద్ సాధించాడు. స్పెయిన్‌లో జరిగిన టోర్నీలో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాకు సంబంధించి ఫైనల్ నార్మ్‌ను సాధించాడు. స్పెయిన్ నుంచి మంగళవారం నగరానికి చేరుకున్న బాలచంద్ర ప్రసాద్‌కు ఏపీ చెస్ అసోసియేషన్ కార్యదర్శి డి.శ్రీహరి, గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబు, గ్లోబల్ చెస్ అకాడమీ కార్యదర్శి ఎస్‌కే ఖాసీం, చైతన్య, క్రీడాకారులు తదితరులు అభినందనలు తెలిపారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన ధుళిపాళ్ల బాలచంద్రప్రసాద్‌కు ప్రముఖ చెస్ శిక్షకుడు జి.మురళీ కృష్ణ కోచ్‌గా వ్యవహరించారు.

మా స్థలాలకు ప్రత్యామ్నాయం చూపండి..

భూ సేకరణలో భూములు కోల్పోయిన స్థల యజమానుల వేడుకోలు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : భూ సేకరణలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న తమకు గ్రామంలోనే ప్రత్యామ్నాయం చూపాలని మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన స్థల యజమానులు మీడియా ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. నవులూరు గ్రామంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న యజమానులు ప్రెస్ క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థల యజమాని రామకృష్ణ మాట్లాడుతూ 1979లో నవులూరులోని పుట్టతోట వెనుక ఉన్న సర్వే నెం.64, 65 ఏబీ, 65బీలలో 5.40 ఎకరాల స్థలం కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజించినట్లు చెప్పారు. గ్రామ లెక్కల రికార్డులను పరిశీలించి పట్టా భూములనే కొనుగోలు చేశామన్నారు. నవులూరు పంచాయతీ గతంలోనే లే అవుట్ అప్రూవ్ చేసిందని తెలిపారు. ఈ క్రమంలో 1986లో ఆ భూమిని వీజీటీఎం ఉడా భూ సేకరణలో భాగంగా తీసుకుందన్నారు. దీనికి సంబంధించిన అవార్డు మొత్తాన్ని తాము తీసుకోకుండా నిరాకరించామని వివరించారు. అధికారులు మాత్రం ఆ మొత్తాన్ని కోర్టులో తమ పేరిట డిపాజిట్ చేసినట్లు చెబుతున్నారన్నారు. తాము అవార్డు మొత్తాన్ని తీసుకోబోమని, సీఆర్‌డీఏ అధికారులు, సీఎం స్పందించి స్థలానికి బదులు గ్రామంలోనే మరోచోట ప్రత్యామ్నాయం చూపాలని వేడుకున్నారు. మరో యజమాని హనుమంతరావు మాట్లాడుతూ తాము కొనుగోలు చేసిన స్థలాన్ని ఉడా సేకరించి అమరావతి టౌన్ షిప్‌కు కేటాయించిందన్నారు. ప్లాట్లు ముప్పై ఏళ్ల కిందటే అభివృద్ధి చేసినట్లు సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారని, వాస్తవానికి అక్కడ ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఉడా భూసేకరణ జరిపినందున తామేమీ చేయలేమని అధికారులు తేల్చి చెప్పారన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని తమకు గ్రామంలోనే ప్రత్యామ్నాయ స్థలం చూపాలని కోరారు. అంతా సామాన్య, మధ్య తరగతికి చెందిన వారమని, తమ గోడు ఆలకించాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో స్థల యజమానులు సాంబశివశాస్త్రి,, జీ. లీల, వి. విజయలక్ష్మి, లక్ష్మీఅన్నపూర్ణ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నవులూరుకు చెందిన స్థల యజమానులు

ముగిసిన ఎడ్ల పోటీలు

సత్తాచాటిన కృష్ణా జిల్లా గిత్తలు

ప్రత్తిపాడు : నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఈనెల 25వ తేదీ నుంచి జరుగుతున్న ఎన్టీఆర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండ లాగుడు ప్రదర్శన పోటీలు మంగళవారం ముగిశాయి. చివరి రోజు సీనియర్స్ విభాగంలో వివిధ జిల్లాల నుంచి 11 జతల గిత్తలు పోటీల్లో పాల్గొన్నాయి.

సీనియర్స్ విభాగంలో విజేతలు..

కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య, శ్రీమధులకు చెందిన గిత్తలు 2,711.4 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన మర్రి సుందరరామిరెడ్డి గిత్తలు 2,700 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమదలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య, శ్రీమధు (ఒక గిత్త), కృష్ణా జిల్లా తోటవల్లూరు మండలం కల్లంవారిపాలెంకు చెందిన బుద్ధి గాంధరహాసరెడ్డి (ఒక గిత్త) ల జోడీ 2,416 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని గెలుచుకున్నాయి. అలాగే, కృష్ణా జిల్లా ఘంటసాలకు చెందిన బొర్రపాటి నవనీత్‌కృష్ణచౌదరి గిత్తలు 2,403.7 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన శామనపూడి శివారెడ్డి గిత్తలు 2,400 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కాగా, కృష్ణా జిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన కోనేరు నిరూప్‌బాబు గిత్తలు 2,270 అడుగులు లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. విజేతలకు స్థానిక ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు బహుమతులను ప్రదానం చేశారు.



సీనియర్స్ విభాగంలో బండ లాగుతున్న కృష్ణా జిల్లా గిత్తలు

మునగ సాగు... బాగు బాగు..!

మునగ చేసే మేలు ఇంతింత కాదని పెద్దలు చెబుతారు. మంచి పోషక పదార్థంగానే కాక, ఆరోగ్యపరంగా కూడా పలు రకాల ఆయుర్వేద మందుల తయారీలో కూడా మునగ ఆకులను ఉపయోగిస్తారు. గతంలో పల్లెటూళ్లలో ప్రతి ఇంట్లోనూ తప్పకుండా ఒక మునగచెట్టు పెంచుకునేవారు. ఇటీవల రైతులు మునగసాగులో లాభాలను గుర్తించి ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా సాగు చేయడం ప్రారంభించారు.

- సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి
- తక్కువ పెట్టుబడి, ప్రయోజనం అధికం
- గిట్టుబాటు ధరతో రైతన్నకు ప్రయోజనకరం





గోపాళంవారిపాలెంలో సాగులో ఉన్న మునగ పంటపొలం, మునక్కాయలను గ్రేడింగ్ చేస్తున్న మహిళలు

చిలకలూరిపేటరూరల్ : ఖరీఫ్ ...రబీ రెండు సీజన్లలోనూ మునగ పంటను పండించుకునే అవకాశం ఉంది. అందుబాటులో నీటి సౌకర్యం ఉంటే వేసవిలోనూ ఈ పంటను సాగు చేసుకోవచ్చు. దిగుబడి అయిన పంటకు అన్ని కాలాల్లోనూ డిమాండ్ ఉంటుంది. గిట్టుబాటు ధరలూ లభిస్తాయి.

సేంద్రియ వ్యవసాయం

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మునగలో ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. పంటపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తే ఒకే సంవత్సరంలో నాలుగు విడతలు వచ్చే కాయలు ఆరు విడతలు వస్తాయని తెలుపుతున్నారు. పంటమార్పిడి విధానంతో ఈ పంటను సాగుచేస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడిని నీటిని అందిస్తే మునగా అధిక దిగుబడిని ఇస్తుందని రైతులు స్వయంగా పేర్కొంటున్నారు.

సాగు చేస్తున్న గ్రామాలు ... పంట వివరాలు

మండలంలోని గోపాళంవారిపాలెం, కొత్త రాజాపేట, మురికిపూడి, దండమూడి తదితర గ్రామాలకు చెందిన రైతులు 3,200 ఎకరాల్లో పంటను సాగు చేశారు. ఖరీఫ్ ప్రారంభంలో వచ్చే తొలకరి వర్షాల సమయంలో మునగ పిలకలను నాటి సాగు చేస్తే ఆశించిన దిగుబడి లభిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. మొక్కలను నాటిన మూడు నెలల కాలానికే పూత ప్రారంభమవుతుంది. రసాయనిక ఎరువులను వినియోగించకుండా వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు అందించిన సూచనలు, సలహాలతో సేంద్రియ ఎరువును రైతులు వినియోగించడంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి లభిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఒక చెట్టుకు నాలుగు నుంచి ఆరువిడతలుగా కాయలను కోసుకునే అవకాశం ఉంటుందని తెలుపుతున్నారు.

పంట దిగుబడి.,. ధరలు

ఒకే ఒక సంవత్సరంలో పండించే ఈ పంటకు ఎకరానికి రూ.20,000 నుంచి రూ22,000 వరకు పెట్టుబడి అవుతుంది. కేవలం ఒక ఎకరం పొలంలో ఒక్కో విడతలో మునక్కాయలు 10 నుంచి 12 క్వింటాళ్లు వస్తాయి. ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి చేతికందడంతో పాటు మిగుళ్లు వచ్చాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరుతడి నీటిని అందించడంతో అధిక వ్యయమైందని తద్వారా వచ్చే అధిక దిగుబడి ఖర్చు వాటికి సరిపోతుందని రైతులు పేర్కొంటున్నారు. ఒక క్వింటా మునక్కాయల ధర రూ.1100 నుంచి రూ.1250 వరకు మార్కెట్‌లో లభిస్తుందని చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో దళారీలు లేని పక్షంలో ఇంకా అదనపు ఆదాయం వస్తుందని రైతులు వివరిస్తున్నారు.

కష్టానికి తగ్గ ప్రతిఫలం వస్తోంది



పంట ప్రారంభంలో సాగుకు కొన్ని కష్టాలు ఎదుర్కొన్నాం. వర్షాభావంతో తిరిగి దున్నుదామనే ఆలోచన వచ్చింది. నష్టం వస్తే వచ్చిందని సాగు చేశాం. ఆరుతడి నీటిని అందించాం. కష్టానికి తగ్గ ప్రతిఫలం లభిస్తుంది. కాయలు కోసి మేమే మార్కెటింగ్ చేసుకుంటున్నాం.

–తాడిబోయిన తిరుపతయ్య, రైతు, గోపాళంవారిపాలెం

సేంద్రియ ఎరువుతో పెరిగిన కాపు



రసాయనిక ఎరువులను వినియోగించకుండా శాస్త్రవేత్తల సూచనల మేరకు సేంద్రియ ఎరువులను వినియోగించాం. ఆశించిన దాని కన్నా బాగా కాపు వచ్చింది. మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించింది. సేంద్రియ ఎరువుల వినియోగంతో అదనంగా రెండు విడతల కాపు లభించింది.

–టి.లక్ష్మి, రైతు, గోపాళంవారిపాలెం

సబ్సిడీ అందిస్తాం



కూరగాయల సాగులో భాగంగా మునక్కాయల సాగుకు 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తున్నాం. సాగునీటిని పొదుపు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నాం.

– కె.విజయమోహన్, ఉద్యాన శాఖాధికారి, చిలకలూరిపేట

జీవో 64ను రద్దు చేసేంతవరకు ఉద్యమం

పాత బస్టాండు వద్ద మానవహారం చేపట్టిన విద్యార్థులు



జీవో నంబరు 64ను రద్దు చేయాలని పాత బస్టాండు వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలియజేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

బాపట్ల : వ్యవసాయ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ప్రభుత్వం తీసుకున్న జీవో 64ను రద్దు చేసేంతవరకు ఉద్యమం నిలుపుదల చేసేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు.తమ ఆందోళనలో భాగంగా మంగళవారం వ్యవసాయ కళాశాల నుంచి పాతబస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టిన విద్యార్థులు పాతబస్టాండులో మానవహారం నిర్వహించారు. వ్యవసాయ విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 64తో తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోందని 21 రోజులుగా చేపట్టిన ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంతో కష్టపడి చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రాకుండా దొడ్డిదారిన ఉద్యోగాలు పొందే విధంగా ప్రభుత్వం జీవోను విడుదల చేయడం దారుణమని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వతీరు మార్చుకోకపోతే దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పురవీధుల్లో కొనసాగిన నిరసన ప్రదర్శన

వ్యవసాయ కళాశాల నుంచి సూర్యలంక రోడ్డు, గడియార స్తంభం, జీబీసీ రోడ్డు మీదుగా పాతబస్టాండు వరకు నిరసన ప్రదర్శనను చేపట్టారు. విద్యార్థులు జీవో నంబరు 64కు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు. విద్యార్థుల మానవహారంతో పాతబస్టాండులో ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రయాణికులు సైతం విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.


విమలకుమారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు



విమలకుమారి

వట్టిచెరుకూరు: మండల పరిధిలోని చమళ్ళమూడి గ్రామంలో మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నల్లెబోయిన విమలకుమారి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై నట్టు ఎంఈవో ఆదినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విమల కుమారి 2011లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా, 2012 లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడంలో ముందంజలో ఉన్న విమలకుమారికి పలు అవార్డులు వచ్చినట్టు తెలిపారు. సెప్టెంబరు 5 వ తేదిన డిల్లీలో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతుల మీదుగా విమల కుమారి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా విమలకుమారిని ఎంపీపీ గోబిదేశి శ్రీదేవి, చమళ్ళమూడి గ్రామసర్పంచ్ అక్కి సుశీల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేఎంజీ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

అదృశ్యమైన బాలుడి ఆచూకీ కోసం దర్యాప్తు



చెన్నకేశవులు (ఫైల్)

గుంటూరు ఈస్ట్ : 10వ తరగతి చదువుతున్న 16 సంవత్సరాల బాలుడి ఆచూకీ 40 రోజులుగా తెలియక పోవడంతో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.ఎస్‌హెచ్‌ఓ తిరుమల రావు తెలిపిన వివరాల ప్రకారం మాచర్లకు చెందిన మంజుల నాగరాజు, లక్ష్మి దంపతుల కుమారుడు చెన్నకేశవులు 10వ తరగతి చదువుతన్నాడు.జూలై 19వ తేదీ గుంటూరులోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి మాచర్ల వెళ్ళేందుకు ప్రయాణమై ఇంటి నుంచి బయటకు వచ్చాడు.అయితే చెన్నకేశవులు మాచర్లకు చేరుకోలేదు. దీంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసున మోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 40 రోజులైనా ఆచూకీ తెలియక పోవడంతో తల్లిదండ్రులు ఎస్పీని ఆశ్రయించారు. ఎస్పీ సి.హెచ్.విజయారావు బాలుడి ఆచూకీ కనుగొనడం కోసం ప్రత్యేక బృందాన్ని నియమించారు. ఈ బృందం దర్యాప్తు వేగవంతం చేసింది.ఫోటోలోని బాలుడిని గుర్తించినవారు ఫోన్ నం–9491067811, 9441115593 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

108లో ప్రసవం : తల్లీ, బిడ్డ క్షేమం

కారంపూడి : ఓ తల్లి 108 వాహనంలో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెంకు చెందిన ఆరికట్ల విష్ణుప్రియకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108లో కారంపూడి పీహెచ్‌సీకి తరలిస్తుండగా జూలకల్లు వద్ద నొప్పులు ఎక్కువ కావడంతో వాహనం పక్కన నిలిపారు. ఆమె బాబుకు జన్మనిచ్చింది. ఈఎంటీ రాము, పైలెట్ రాజు సురక్షితంగా కాన్పు అయ్యేందుకు సేవలు అందించారు. వెంటనే కారంపూడి పీహెచ్‌సీకి తరలించారు. తల్లీ బిడ్డలు క్షేమంగా వున్నారు. ఇది ఆమెకు రెండవ కాన్పు. వర్షం పడుతుండగానే వాహనంలో సురక్షితంగా కాన్పు అయింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



వృద్ధుడి మృతదేహం

గుంటూరు ఈస్ట్ : గుర్తు తెలియని 65 సంవత్సరాల వృద్ధుడు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై లాలాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 11వ తేదీన గుర్తు తెలియని వృద్ధుడు సంపత్‌నగర్ మెయిన్‌రోడ్డుపై స్పృహ తప్పి పడిపోయి ఉన్నాడు. స్థానికులు అతనిని 108 ద్వారా జీజీహెచ్‌కు తరలించారు. తన పేరు శివయ్య అనిమాత్రమే వైద్యులకు వృద్ధుడు తెలిపాడు .ఇతర వివరాలు తెలియరాలేదు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్లను కొనసాగించాలి

నగరంపాలెం(గుంటూరు) : మిర్చియార్డులో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్లగా నియమించిన వారిని కొనసాగించాలని రాజధాని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు టీడీపీ ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. తమకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం క్రింద శిక్షణ ఇచ్చి 17 మందిని 2016 మార్చి 19న మిర్చియార్డులో డేటా ఎంట్రీ ఆపరేటర్లగా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇటీవల ఆకస్మాత్తుగా ఉద్యోగాల్లో నుంచి తొలగించారన్నారు. తమను కొనసాగించాలని కోరుతూ మంగళవారం వారు ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే మోదుగులను కలిసి వినతి పత్రాలు అందించారు.

ధన నాథుడికి దండాలు..



ముప్పాళ్లలో రూ.5 లక్షల కరెన్సీతో వినాయకుడికి అలంకరణ

వినాయక నవరాత్రులను పురస్కరించుకుని గణనాథుడిని ధననాథుడిగా మంగళవారం అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. మేళతాళాలు, బేతాళ నృత్యాలతో అంగ రంగ వైభవంగా వీధుల్లో ఊరేగించారు. వివిధ రకాల భారీ వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. ఉత్సవాల్లో భాగంగా శివలింగానికి మహారుద్రాభిషేకం చేశారు. కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. –సాక్షి నెట్‌వర్క్



గుంటూరు వెంకటప్పయ్య కాలనీ 1/10లో వినాయకుడి విగ్రహానికి 17లక్షల 17వేల 17 వందల 17 రూపాయలతో అలంకరణ



అమరావతి మెయిన్ రోడ్డులో నిమజ్జనానికి తరలిన గణనాథులు



■ లడ్డూ ధర రూ.4.80 లక్షలు

నూజెండ్ల మండలంలోని గురప్పనాయుడి పాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలికింది. గ్రామానికి చెందిన గన్నమనేని సుబ్బారావు రూ.4.80 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నాడు. గ్రామ సంప్రదాయం ప్రకారం తెల్లగుర్రంపై ఊరేగింపుగా ఇంటి వద్దకు చేర్చారు. గ్రామ సర్పంచ్ యెండ్లూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. – గురప్పనాయుడిపాలెం(నూజెండ్ల)



వినుకొండలో రూ.4 లక్షల కరెన్సీ నోట్ల అలంకరణలో బాలగణేషుడు



మంగళగిరిలో శివలింగానికి రుద్రాభిషేకం చేస్తున్న స్వామిజీలు



పిడుగురాళ్ల పట్టణంలో గణపతి ఉత్సవాల్లో భాగంగా బేతాళ నృత్యాలు

సెపక్‌తక్రా చాంప్స్ తమిళనాడు, తెలంగాణ

- పురుషుల విభాగంలో రన్నరప్‌గా ఆంధ్రప్రదేశ్
- తృతీయ స్థానంలో నిలిచిన ఏపీ మహిళా జట్టు

విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 5వ సౌత్‌జోన్ సెపక్‌తక్రా టీమ్ చాంపియన్‌షిప్‌ను పురుషుల విభాగంలో తమిళనాడు, మహిళల విభాగంలో తెలంగాణ జట్లు కైవసం చేసుకున్నాయి. పురుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానం, కేరళ, గోవా జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాన్ని పొందాయి. మహిళల విభాగంలో గోవా జట్టు ద్వితీయ స్థానం, ఆంధ్రప్రదేశ్, కేరళ జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. మంగళవారం జరిగిన పురుషుల విభాగం మ్యాచ్‌లలో కేరళ జట్టుపై 03 తేడాతో ఆంధ్రప్రదేశ్, గోవాపై 0–3 తేడాతో తమిళనాడు, కర్ణాటక జట్టుపై 1–2 తేడాతో ఆంధ్రప్రదేశ్, గోవాపై 0–3 తేడాతో తమిళనాడు జట్లు విజయం సాధించాయి. సెమీఫైనల్స్‌లో కేరళపై 0–2 తేడాతో తమిళనాడు, గోవాపై 0–2 తేడాతో ఆంధ్రప్రదేశ్ గెలుపొంది ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌పై 0–2 తేడాతో కేరళ జట్టు విజయం సాధించింది. మహిళల విభాగంలో గోవా జట్టు 3–0 తేడాతో కర్ణాటకపై, తెలంగాణ జట్టు 3–0 తేడాతో గోవాపై, గోవా జట్టు 3–0 తేడాతో ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందాయి. మహిళల విభాగం మ్యాచ్‌లు రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో నిర్వహించారు.





దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో ఐదవ సౌత్‌జోన్ సెపెక్ తక్రా క్రీడల దృశ్యాలు

సాక్షి మైత్రి మహిళ
శిక్షణ తరగతులు

సాక్షి మైత్రి మహిళ

పాతగుంటూరు : సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మెహందీ, నెయిల్ ఆర్ట్ కోర్సులో శిక్షణ తరగతులు ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్నారు. కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, చిల్డ్రన్ స్పెషల్ డిజైన్స్, అరబిక్ డిజైన్స్, బెంగాల్ డిజైన్స్, ఇండియన్ డిజైన్స్, పార్టీ మెహందీ(టటూస్ స్టైల్ విత్ గ్లిట్టర్స్), బేసిక్ నెయిల్ ఆర్ట్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు పేరు నమోదు చేయించుకోవాలి. ఫీజు రూ.600 చెల్లించాల్సి ఉంది. వివరాలకు షీ షైన్ హెర్బల్ బ్యూటీ పార్లర్, గాయత్రి బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్, ఆపోజిట్ విజేత సూపర్ మార్కెట్, బృందావన్ గార్డెన్స్, గుంటూరులో కానీ, సెల్ : 96663 72301 నంబరులో సంప్రదించగలరు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తారు. శిక్షణకు వచ్చే వారు మెహందీ కోన్స్, సిజర్స్, సెల్లో టేప్, పాలిథిన్ కవర్స్, లాంగ్ ప్లెయిన్ నోట్ బుక్, పెన్సిల్ తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంది.

సమాజ గతకి.. ఉన్నతికి.. చైతన్యం జ్వాల వ్యాప్తికి ఎందరో మహానుభావులతో పాటు అద్భుత రచనలు.. సినిమాలు.. నాటకరంగం ఎంతో దోహదపడ్డాయి. కొత్తదనం వచ్చిచేరే కొద్దీ.. పాతది మరుగునపడటం చూస్తూనే ఉంటాం. నూటపాతిక వసంతాల వయసుగల కన్యాశుల్కం నాటకం కొత్త చరిత్ర సృష్టించింది. ఓ దురాచారాన్ని తీవ్ర స్థాయిలో వ్యంగ్యంగా ఎండగట్టి ఇప్పటికీ నిత్య నూతనంగా జనం మదిలో చెరగని ముద్రవేసిన అపురూప నాటకం. ఈ నాటకం వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గుంటూరు జిల్లా ముద్దుబిడ్డల విశేషాల సమాహారం 'సాక్షి' పాఠకుల కోసం.


నాటకంలోని సన్నివేశం

చరితకు సాక్ష్యం కన్యాశుల్కం

- వ్యంగ్య చారిత్రక ఇతిహాసం
- 125 ఏళ్లు పూర్తిచేసుకున్న కన్యాశుల్కం నాటకం
- ఈ నాటక ప్రచారానికి దోహదపడ్డ జిల్లా వాసుల గురించి..

తెనాలి : మహాకవి గురజాడ అప్పారావు రాసిన తొలి సాంఘిక నాటకం 'కన్యాశుల్కం' తెలుగు నాటకరంగ చరిత్రలో ఒక వ్యంగ్య చారిత్రక ఇతిహాసం. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్త మోత్తమ రచనల్లో ఒకటి. నూట పాతికేళ్లుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఈ నాటక వ్యాప్తిలో జిల్లా వాసుల కృషి ఎంతో ఉంది. ఆ విశేషాలివి..




'అబ్బూరి' కృషి అపూర్వం

ప్రజలకు సన్నిహితంగా ఉన్నటువంటి భాషలో, తెలుగు సంస్కారంలో ఉన్న దైన్యాన్ని, మాలిన్యాన్ని, కుట్రల్ని, కుహకాల్ని, ఆశని, నిరాశని చిత్రించటంలో ఈ నాటకాన్ని మించింది ఇంకోటి లేదు.. నేడే కాదు, రేపటి క్కూడా ఇది ఆడదగినది.. చూడదగినది' అని తెనాలి సాహితీవేత్త, తొలితరం భావకవి, నటుడు అబ్బూరి రామకృష్ణారావు కొన్ని దశాబ్దాల కిందట అన్న మాట వాస్తవమైంది. కన్యాశుల్కం నాటకాన్ని వ్యాప్తి చేయటంలో ఆయన కృషి విస్మరించ వీలులేనిది. వాడుక భాషలోని కన్యాశుల్కం నాటకం ప్రదర్శనయోగ్యం కాదనే భావనతో దశాబ్దంపైగా స్తబ్దతగా ఉండిపోయింది. అబ్బూరి రామకృష్ణారావు 1932లో కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శనకు అనుకూలమైన సమయానికి కుదించి రాశారు. ఆ కూర్పుతో రాష్ట్రంలోని పలు ప్రదేశాల్లో వందకుపైగా ప్రదర్శనలిచ్చి, తెలుగు ప్రేక్షకుల్లో వ్యాప్తి చేశారు. రామకృష్ణారావు తర్వాత తెనాలికే చెందిన రంగస్థల ప్రముఖుడు ఏఆర్ కృష్ణ తనదైన శైలితో మార్పులు చేసుకుని ప్రదర్శించారు. వాస్తవానికి తెనాలిలో కన్యాశుల్కం పూర్తినాటకాన్ని 1924లోనే ప్రదర్శించారు. ఆనాడు ప్రముఖ రంగస్థల నటులు ప్రధాన పాత్రల్లో నటించారు. పద్మశ్రీ అవార్డుగ్రహీత స్థానం నరసింహారావు మధురవాణి పాత్రలో జీవించారు. బుల్లితెర వ్యాప్తిలోకి వచ్చాక 2006లో చెన్నైలో స్థిరపడిన తెనాలికి చెందిన పారిశ్రామికవేత్త మల్లాది సచ్చిదానందమూర్తి కన్యాశుల్కం పూర్తి నాటకాన్ని టీవీ సీరియల్‌గా తీశారు. 13 వారాలపాటు ప్రముఖ మాటీవీలో ప్రసారమైంది. గిరీశంగా గొల్లపూడి మారుతీరావు, మధురవాణిగా జయలలిత నటించారు.

అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే..

గురజాడ 150వ జయంతికి ఈ నాటకం మరో మలుపు తీసుకుంది. విజయనగరంలోని నవయుగ ఆర్ట్స్ సంస్థ గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకాన్ని ఎటువంటి మార్పులు, కత్తిరింపులు లేకుండా యథాతథంగా 2012 సెప్టెంబరు 21న విశాఖలో ప్రదర్శించారు. ప్రేక్షకులు ఆదరించటంతో గత మార్చిలో గుంటూరుతో కలిపి తొమ్మిది సార్లు ప్రదర్శించారు. నటీనటులు 45 మందికాగా, సాంకేతిక నిపుణులు, సహాయకులు మరో 20 మంది ఉంటారు. రెండు విరామాలతో మధ్యాహ్నం 2 గంటల్నుంచి రాత్రి 10 గంటల వరకు నడిచే ఈ ప్రదర్శనకు అన్నిచోట్లా అద్భుతమైన స్పందనే. కన్యాశుల్కం నాటక జైత్రయాత్రకు సారథులిద్దరూ జిల్లా వాసులు కావటం మరో విశేషం. నాటక దర్శకుడు శొంఠినేని కిశోర్ స్వస్థలం చిలకలూరిపేట దగ్గర్లోని లింగారావుపాలెం. లింగారావుపాలెంలో 'కొండవీటి కళాపరిషత్'తో నాటకాల్లో నటన, దర్శకత్వం, నిర్వాహక బాధ్యతల్లో కొనసాగుతున్న కిశోర్, 1979లో ఆర్టీసీలో ఉద్యోగంతో విజయనగరం వెళ్లారు. 1985లో 'తెలుగు విజ్ఞాన పీఠం' రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో ద్వితీయ బహుమతిని పొందారు. 2004లో దుర్యోధన పాత్రలో వీరు నటించి, దర్శకత్వం వహించిన 'వీరాభిమన్య' పద్య నాటకానికి మూడు నంది బహుమతులు లభించాయి. విజయనగరంలో సాహిత్య ప్రముఖుడు చలసాని ప్రసాద్, 'వెలుగు' రామినాయుడు సూచనపై 150వ జయంతికి విశాఖలో పూర్తినాటకాన్ని వేశారు. రిహార్సల్స్ కోసం విజయనగరంలోనే రూ.5 వేల అద్దెకు ఇల్లు తీసుకుని చలసాని సూచనతో 'కన్యాశుల్కం' అని పేరు పెట్టాం' అని కిశోర్ గుర్తుచేసుకున్నారు. ఎంఆర్ఐ స్కానింగ్ టెక్నాలజిస్ట్‌గా అప్పుడు విజయనగరంలో ఉంటున్న గుంటూరు జిల్లా వాసి విష్ణుమొలకల రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.


అబ్బూరి రామకృష్ణారావు


శొంఠినేని కిశోర్


విష్ణుమొలకల రామకృష్ణ


మల్లాది సచ్చిదానందమూర్తి

పెద్దలతో పాటు యువత మెచ్చిన 'కన్యాశుల్కం'..

ప్రదర్శించిన అన్నిచోట్లా అద్భుతమైన స్పందన రావటం నాటి రామకృష్ణారావు చేసిన వ్యాఖ్యలు నిజమనిపించాయి. పెద్దవాళ్లకు ఎటుతిరిగి నాటకం నచ్చుతుంది.. యువతరం కూడా దీన్ని ఎంజాయ్ చేయటం గొప్ప విషయమని కిశోర్ అన్నారు. అమెరికాలోని తెలుగు సంస్థలు సమయాన్ని తగ్గించి ప్రదర్శించమని కోరినా, నాటకం ఔచిత్యం దెబ్బతింటుందనీ, లింకులు తెగిపోతాయన్న భావనంతో అంగీకరించలేదని చెప్పారు. రిటైరై ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న కిశోర్, ప్రజాదరణ ఉన్నంతవరకు కన్యాశుల్కం పూర్తి నాటకాన్నే ప్రదర్శిస్తామని చెప్పారు.


సీఎం చంద్రబాబు నుంచి పురస్కారం అందుకుంటున్న అనంతపద్మనాభరావు


వేంపల్లి షరీఫ్


చందు సుబ్బారావు


శంకరనారాయణ


విహారి (కృష్ణా జిల్లా)


జి.దామోదరనాయుడు


మహాదేవమణి


ఈమని శివనాగిరెడ్డి

తెలుగు అందరితో వెలుగు

శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్

విజయవాడ కల్చరల్ : తెలుగు భాషా వైభవానికి అందరూ కృషి చేయాలని శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా వ్యవహారిక భాషా ఉద్యమ సారథి గిడుగు రామమూర్తి పంతులు 154వ జయంతి వేడుకలను తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాషకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులని కొనియాడారు. వ్యవహారిక భాషా ప్రాముఖ్యతను లోకానికి చాటడంలో ఆయన చేసిన కృషిని చరిత్ర మరువదని వివరించారు. భాషా సాంస్కృతిక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి మేధావుల సలహాలు తీసుకుంటామని చెప్పారు. సంగీత విద్వాంసురాలు కన్యాకుమారి రూపొందించిన అమరావతి గీతం జొన్నవిత్తుల రాయగా అమరావతి నూతన రాగం సీడీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్ సలహాదారుడు డాక్టర్ పరకాల ప్రభాకర్, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డి.విజయభాస్కర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బుద్ధప్రసాద్, వేదికపై సీఎం చంద్రబాబు

అలరించిన నృత్య ప్రదర్శనలు

కార్యక్రమం ప్రారంభంలో ప్రజానాట్య మండలి కళాకారులు రాజేష్ బృందం తెలుగు భాషావిశిష్టతపై పాటలు పాడారు. ఆనంద్ నిర్వహించిన మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ ఆకట్టుకుంది. నాట్యాచార్యుడు సప్తా శివకుమార్ బృందం స్వాగత నృత్యంతో పాటు తెలుగు భాషా వైభవం చాటేలా నృత్యాలు ప్రదర్శించారు.

భాషా వైభవాన్ని చాటిన పద్యవాద్య కచేరీ


భాషావేత్త జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు నిర్వహించిన పద్యవాద్య కచేరీ భాషా వైభవాన్ని చాటింది.

పురస్కారాల ప్రదానం

రాష్ట్రంలోని 13 జిల్లాలు, హైదరాబాద్, చెన్నై ప్రాంతల నుంచి తెలుగు భాష కోసం కృషి చేసిన భాషాకోవిదులను ప్రభుత్వం పురస్కారాలతో సత్కరించింది.

తడబడ్డ సీఎం, మంత్రి అఖిలప్రియ

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కృష్ణా జిల్లా చైర్‌పర్సన్ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అని ప్రస్తావించగా, మంత్రి అఖిలప్రియ గిడుగు రామమూర్తి పంతులు పేరును గిడుగు మూర్తిగా ప్రస్తావించారు.


రామతీర్థ


ద్రావిడదేశం కృష్ణారావు


వి.రామారావునాయుడు



కృష్ణాజి


మల్లిపురం జగదీష్


గూటం స్వామి


సత్యనారాయణమూర్తి



కె.విమలకుమారి (కృష్ణా)


దుబ్బలదాసు


సవ్వప్పగారి ఈరన్న


పి.బాలాజీ


జూపల్లి ప్రేమ్‌చంద్


పి.రమేష్‌నారాయణ


రాధేయ



డి.మస్తానమ్మ


కె.రాజారామ్మోహనరాయ్


రసరాజు


వి.సింగారావు


వీఆర్ రాసాని


రామతీర్థ


జి.రామలింగేశ్వరరావు


కన్యాకుమారి

ఏకాగ్రత కోసం ధ్యానం

- అర్జున అవార్డు అందుకున్న వెన్నం జ్యోతిసురేఖ
- చదువులోనూ.. క్రీడల్లోనూ కాంతిరేఖ
- యువతకు ఆదర్శం ఆమె ప్రయాణం

ఆర్చరీ 'కాంపౌండ్ క్యాటగిరీ'లో అవార్డు అందుకున్న ప్రథమ మహిళ.. దక్షిణ భారతదేశంలో ఆర్చరీలో అర్జున అవార్డు అందుకున్న తొలి క్రీడాకారిణి.. ఒకే క్యాలెండర్ ఇయర్‌లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో గెలుపొందిన ఏకైక బాలిక.. నాలుగేళ్ల వయస్సులోనే కృష్ణా నదిలో 5 కిలోమీటర్లు ఈత కొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన ఘన చరిత్ర.. ఏడేళ్లుగా భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్న కీర్తి.. ఇవన్నీ కలిస్తే జ్యోతిసురేఖ. క్రీడల్లో కాంతిరేఖ అయిన ఈ చిన్నది ఆగస్టు 29న న్యూఢిల్లీలో అర్జున అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా జ్యోతిసురేఖ తన అంతరంగాన్ని ఆవిష్కరించింది. 'సాక్షి'తో పంచుకుంది.

మా నాన్న, అమ్మ, తాత ఆ రోజుల్లో చెడుగుడు బాగా ఆడేవారు. మా కుటుంబంలో ఎవ్వరూ జాతీయ స్థాయికి చేరుకోలేకపోయారు. నన్ను ఉన్నత స్థాయికి తీసుకురావడం కోసం చల్లపల్లి నుంచి విజయవాడకు మకాం మార్చారు నాన్నవాళ్లు.

బాగా ప్రోత్సహించారు..

ఆటలతో పాటు, చదువులోనూ ముందుండేలా చూశారు అమ్మానాన్నలు. ప్లస్‌టూ సీబీఎస్ఈ సిలబస్‌లో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. ఇంజినీరింగ్ డిస్టిన్‌క్షన్‌లో పూర్తి చేసి, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. మా కాలేజీకి అంతర్జాతీయ స్థాయిలో 16 పతకాలు సాధించాను.

ఫిట్‌నెస్ అవసరం..

ఆటల్లో రాణించాలంటే శారీరక దారుఢ్యం చాలా అవసరమని నాన్న బాగా శ్రద్ధ వహించేవారు. అందువల్లే చిన్నప్పటి నుంచి బలంగా, దృఢంగా ఉండేలా చూసుకున్నా. నాలుగు సంవత్సరాలు నిండే వయసులో కృష్ణా నదిలో ఐదు కిలోమీటర్ల దూరాన్ని ఈతకొట్టి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కాను. ఏడో తరగతికి వచ్చేవరకు ఈత పోటీల్లో పాల్గొన్నాను. కానీ ప్రపంచ స్థాయిలో పతకాలేమీ సాధించలేకపోయా. రాష్ట్ర స్థాయిలో సుమారు 200 మెడల్స్ వచ్చాయి. అంతర్జాతీయ స్థాయికి రావాలంటే ఆర్చరీలోకి ప్రవేశించడం మంచిదని నాన్నగారు చెప్పడంతో, ఆ వైపు అడుగులు వేశాను. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రతి రోజూ 30 మీటర్ల దూరానికి 200 బాణాలు గురి చూసి సాధన చేసేదాన్ని. ఎంత సాధన చేస్తే అంత బాగా అనుకున్న లక్ష్యం చేరుకోగలుగుతానని, ఆట మీద ప్రేమ పెంచుకోమని నాన్న పదేపదే చెప్పేవారు. ఇప్పటికీ అదే చెబుతూ ఉంటారు. ఆటలో ఏకాగ్రత కోసం ధ్యానం చేయడం అలవాటు చేశారు నాన్నగారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ


జ్యోతిసురేఖ సాధించిన పతకాలు


అర్జున అవార్డు నమూనా



మా అమ్మాయికి సింప్లిసిటీ అంటే ఇష్టం

బంగారు పతకం అందుకున్నప్పుడు, ఓడిపోయినప్పుడు ఒకేలా ఉంటుంది. గర్వం దరిచేరనివ్వదు. రికార్డుల కోసం కాకుండా ఆట కోసం ఆడమని, గెలుపు ఓటములు సహజమని చెప్తాను. ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటుంది. శరీరదారుఢ్యం కోసం చికెన్, రొయ్యలు ఎక్కువగా తీసుకుంటుంది. 18 సంవత్సరాలకే ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించినప్పుడు, 2014లో ప్రపంచ ఆర్చరీలో బంగారు పతకం సాధించినప్పుడు సంతోషపడ్డాం. 'చదువు, ఆటలు రెండు కలిపి 21 సంవత్సరాలకే సాధించింది' అని భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. సాధారణంగా జీవితంలో ఎదురు దెబ్బలు తగిలినప్పుడు చతికిలపడతారు. కానీ మా అమ్మాయి అవేమీ పట్టించుకోలేదు. లక్ష్యసాధన మీద గురి పెట్టింది. అనుకున్నది సాధించింది. ఓఎన్‌జీసీ స్కాలర్‌షిప్ తీసుకుంటోంది. 2016 'సాక్షి' ఎక్స్‌లెన్సీ అవార్డు అందుకుంది.

– వన్నెం సురేంద్ర, జ్యోతిసురేఖ తండ్రి